18 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 198 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



20,21 తేదీల్లో రెండ్రోజులు

## ఉపరాష్ట్రపతి పర్యటన

ఏర్పాట్లను ఆరా తీసిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,డిసెంబర్ 17( వెలుతురు):** భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్ట్



## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

**న్యూఢిల్లీ,డిసెంబర్17( వెలుతురు):** భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో



## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

ద్రౌపది ముర్ముకు స్వాగతం

పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం

**హైదరాబాద్,డిసెంబర్ 17 వెలుతురు:** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన

మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి

మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం

బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్

22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం

ముగిసిన పంచాయితీ

# సమరం

పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి

కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564,

## 22న సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

20 నుంచి 22కు వాయిదా వేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,డిసెంబర్ 17( వెలుతురు):** తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు



## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

ఇథియోపియా పార్లమెంటులో మోదీ ప్రసంగం





**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 వెలుతురు:** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత

## ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు



**హైదరాబాద్,డిసెంబర్17( వెలుతురు):** తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ



## తెలంగాణ స్పీకర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం సరికాదు..

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 17:** తెలంగాణ స్పీకర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం సరికాదని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు స్పష్టంగా మూడు నెలల్లో నిర?యాన్ని ప్రకటించాలని ఆదేశిస్తే, దాదాపు సంవత్సరంపై తొమ్మిది నెలలు అవుతున్నా ఇప్పటివరకు తీర్పు వెల్లడించకుండా ఎందుకు కాలయాపన చేశారన్నారు. సుప్రీం కోర్టు ఎల్లుండి వరకు తీర్పు ఇవ్వాలని

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ



**హైదరాబాద్,డిసెంబర్ 17( వెలుతురు):** రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్

## జిహెచ్ఎంసి వార్డుల డీలిమిటేషన్

గడువును 19 వరకు పొడిగించిన హైకోర్టు

జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం



**హైదరాబాద్, డిసెంబర్ 17 వెలుతురు:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్

## స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు

తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే

అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు



**హైదరాబాద్,డిసెంబర్ 17 వెలుతురు:** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక

## కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి

ప్రాయోజిత పథకాల్లో వెనకబాటు సరికాదు

నిధులను సకాలంలో వినియోగించాలి

అధికారులు, మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి,డిసెంబర్ 17 వెలుతురు:** కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నాడు సమీక్ష జరిపారు. కొన్ని శాఖలు, కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అన్నారు. ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన కేంద్ర నిధులను జనవరి 15వ తేదీ నాటికి ఖర్చు పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. సమగ్ర శిక్షా పథకం కింద రూ.1363 కోట్లకు రూ.1259 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పెండింగులో ఉన్న నిధులను కూడా త్వరితగతిన ఖర్చు పెడతామని మంత్రి లోకేష్ చెప్పారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి రూ.1200 కోట్లు అడిగామని సీఎంకు లోకేష్ వివరించారు . పీఎంఏవై-అర్బన్ నిధులు ఖర్చు పెట్టే అంశాన్ని పర్యవేక్షించాలనని మంత్రి



కొలుసు పార్థసారధిని సీఎం ఆదేశించారు. గతంలో విజిలెన్స్ విచారణ కారణంగా పనులు నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు వెసులుబాటు కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. తద్వారా

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ది

గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు

**సిద్దిపేట,డిసెంబర్17 వెలుతురు:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు



## స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

హైకోర్టులో సవాల్ చేస్తాం: బిఆర్ఎస్

**హైదరాబాద్,డిసెంబర్ 17 వెలుతురు:** ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని, ఆయన నిర్ణయంపై హైకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. ఇది స్పీకర్ నిర్ణయం కాదని, జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నిర్ణయమని విమర్శించారు. స్పీకర్‌ను

## జిహెచ్ఎంసి వార్డుల డీలిమిటేషన్

పక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ పక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్కానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరపున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

## స్పీకర్ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

ముఖ్యమంత్రి ఇబ్బంది పెడుతున్నారని సంజయ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ రాజు నుంచి ఎప్పుడో జడ్జిమెంట్ వచ్చిందని, ఆర్డర్ కాపీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి వచ్చిందని సంజయ్ విమర్శించారు. ట్రెజరీ బెంచ్‌కి టాయిలెట్ దగ్గరగా ఉంటుందని కాంగ్రెస్ వాళ్ళ పక్కన కూర్చున్నామని తమ ఎమ్మెల్యేలు చెబుతున్నారని సంజయ్ అన్నారు. 'మా వాదనలు పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పునిచ్చారు. స్పీకర్ తీరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది. తీర్పు కాపీని అధ్యయనం చేసి హైకోర్టుకు వెళ్తామ'ని సంజయ్ తెలిపారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా ఉన్న స్పీకర్ తీర్పును వ్యతిరేకిస్తున్నామని, స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉండాలని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. స్పీకర్ పూర్తిగా విఫలమయ్యారని, స్పీకర్ తీర్పుపై జనాలు నవ్వుకుంటున్నారని, వ్యవస్థలపై ఉన్న నమ్మకం పోయిందని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే ఉప ఎన్నికలు వస్తాయా అని సీఎం అన్నారని, తాజాగా స్పీకర్ జడ్జిమెంట్ కూడా సీఎం మాటలలాగానే ఉందని విమర్శించారు.

### స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని,



సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి

పీఎంఏవై -అర్బన్ ఇళ్లకు మరింతగా ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. 'వివిధ సీఎస్ఎస్ పథకాల ద్వారా రూ. 24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా.. ఇంకా రూ. 6,252 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వ శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకోవటంలో ఎందుకు వెనుకపడుతున్నాయని ప్రశ్నించారు. ఏడాది చివరిలో కేంద్రంలోని వివిధ శాఖల వద్ద నిధులు ఉండిపోతున్నాయి. వాటిని సమర్థంగా వినియోగించుకోవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్‌లో కేవలం 38 శాతం మాత్రమే ఖర్చు చేయడం ఏంటి? జనవరి నాటికి పీఎంఏవై అర్బన్‌లో 75 శాతం నిధులు ఖర్చు చేస్తే అదనంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ నిధులను త్వరితగతిన ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు, రాష్ట్ర కృషీ వికాస్ యోజన కింద కూడా త్వరితగతిన నిధులు వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన మిగతా నిధులను కూడా కేంద్రం నుంచి సాధించే అవకాశం ఉంటుంది. నిధులు లేక ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర పథకాల్లో ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడమేంటీ..? ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం కేటాయించిన రూ.24,513 కోట్లు ఖర్చు చేయాల్సిందే. కేంద్ర నిధులు ఖర్చు చేస్తే మరో రూ.5 నుంచి 6 వేల కోట్లు అదనంగా తెచ్చుకుందాం. ఈ ఏడాది కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రూ. 30 వేల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. కేంద్రంలోని సంబంధిత మంత్రులతో టచ్ లోకి వెళ్లండి. బడ్జెట్ ప్రిపరేషన్ సమయంలోనే కలిస్తే ఏపీకి అదనంగా నిధులు సాధించుకునే అవకాశం ఉంటుంది. ఈ నెలలోనే బ్జడెట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలూ తయారీ మొదలు పెడతాయన్నారు. 63 వేల ప్రభుత్వ ఖాతాలు ఇన్ యాక్టివ్‌గా ఉన్నాయి. ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాల్లో రూ.155 కోట్ల మేర నిధులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. ఆ నిధులను విత్ డ్రా చేయించండి. బ్యాంకుల్లో ఉండిపోయిన నిధులకు సింపుల్ వడ్డీ అయినా వచ్చేలా చూడండి. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఆడిట్స్ త్వరలోనే పూర్తి కావాలి.' అని మంత్రులకు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ది

అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోదీకి

## అరుదైన గౌరవం

భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్సల్టెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్సల్టెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎ÷-లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్సల్టెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

# ముగిసిన పంచాయితీ సమరం

భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

### 22న సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

### ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు.

మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

### తెలంగాణ స్పీకర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం సరికాదు..

హెచ్చరించడంతో నేడు ముగ్గురి ఎమ్మెల్యే లకు ఒక ఎమ్మెల్యే పై క్లీన్ చిట్ ఇచ్చారు, మరి మిగతా రెండు ఎమ్మెల్యే లకు సంబంధించి ఎందుకు పెండింగ్ పెట్టారో సమాధానమివ్వాలన్నారు. కేవలం ఎమ్మెల్యే వెంకట రావు ది మాత్రమే ఎటువంటి ఆధారాలు లేవనీ క్లిన్ చిట్ ఇచ్చారు. మరి ఎమ్మెల్యే లు దానం నాగేందర్, కడియం శ్రీహరి ల పార్టీ ఫిరాయింపులపై ఎటువంటి తీర్పు వెలువరించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. 7గురు ఎమ్మెల్యే లు గూడెం మహిపాల్ రెడ్డి, క ృష? మోహన్, గాంధీ, ప్రకాష్ గౌడ్ లకు క్లిన్ చిట్ ఇచ్చి మిగిలిన యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ ల పై తీర్పు కూడా పెండింగ్ లో పెట్టారు. మూడు నెలల్లో ప్రకటించాల్సిన తీర్పు దాదాపు ఒక సంవత్సరం 9నెలలు గడుస్తున్నా కాలయాపన చేసి కేవలం ఐదుగురు సభ్యుల విషయంలో మాత్రమే తీర్పు వెల్లడించి, మిగతా వారివి పెండింగ్ లో పెట్టడం వెనక కారణమేంటో చెప్పాలన్నారు. ఇది, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన స్పీకర్ ఎందుకని ఈ రకంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు.

### 20,21 తేదీల్లో రెండ్రోజులు

## ఉపరాష్ట్రపతి పర్యటన

చేరుకొని అక్కడ నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

**- కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన**



**కూసుమంచి వెలుతురు డిసెంబర్ 17:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన ప్రజా ప్రతినిధులను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన. అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శాలువ కప్పి, స్వీట్లు తినిపించి మంత్రి అభినందనలు తెలిపారు. అలాగే ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను కూడా అభినందిస్తూ... గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులను కూడా కలిసి ఆయన మాట్లాడారు. అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తూనే ఉండాలని హితవు పలికారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధైర్యం చెప్పారు.

# ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

**- టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం**

**న్యూఢిల్లీ,డిసెంబర్17( వెలుతురు):**



దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడతాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియడం రాష్ట్రానికి గర్వకారణం

**- సజావుగా ఎన్నికలు నిర్వహించిన పంచాయతీరాజ్ సిబ్బందికి, ఇతర శాఖలకు అభినందనలు**

**- నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు**

**- గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలి**

**- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క**



హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 17: గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా, విజయవంతంగా పూర్తి చేసిన పంచాయతీరాజ్ శాఖ సిబ్బందికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అభినందనలు తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కీలక ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిరంతర పర్యవేక్షణ, పారదర్శకత, నిబద్ధతతో పనిచేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే విధంగా, ఎన్నికల అథారిటీగా కీలక బాధ్యతలు నిర్వహించిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ జీ. సృజన కు అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు సహాయ సహకారాలు అందించిన పోలీస్, ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగకుండా, రీపోలింగ్ అవసరం లేకుండా ఎన్నికలు పూర్తి కావడం అందరి సమిష్టి కృషికి నిదర్శనమని ఆమె అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. నిన్నటి వరకు రాజకీయ పోటీలు ఉన్నా, నేటి నుంచి గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను విశ్వాసంతో స్వీకరించి, పారదర్శక పాలనతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పల్లెలే తెలంగాణ సౌభాగ్యం. పల్లెల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి పరిపూర?మవుతుందన్నారు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, మౌలిక వసతులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజాసేవకు అంకితం కావాలని ఆమె కోరారు. గ్రామాల ప్రగతే లక్ష్యంగా, ప్రజల భాగస్వామ్యంతో బలమైన గ్రామపంచాయతీలను నిర్మిద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

# రామ్మోహన్ రావును ఛీ కొట్టి, జూపల్లిని ఓడించిన కోడేరు జనం....!

**- ఈ సర్పంచ్ ఓటమి ముమ్మాటికి జూపల్లిదే..? చలపతి రావ్ ది కాదు...!**

**- చలపతి రావ్ పై ప్రజల్లో ఉన్నది వ్యతిరేఖత కాదు...? సానుభూతి...!**

**- రామ్మోహన్ రావ్ ను కోడేరుకు రానిస్తే కృషా? రావ్ కు సైతం ఇదే పరిస్థితి...!**

**- పోలీసు కేసులు, బెదిరింపులకు జూపల్లికి ఇది మూల్యం...!**

**- పోలీస్ పహారా ను నమ్ముకున్న జూపల్లి, రామ్మోహన్ రావ్...!**

**- కొల్లాపూర్ లో జూపల్లిని గెలిపించిందే మారాడని...!**

**- మంత్రి పదవి అండతో జనాన్ని ఇబ్బంది పెడతారని కాదు...!**

**- జనం అండ ఉన్నోడు జనం నాయకుడవుతాడు...!**

**- దొంగలను, దుర్మార్గులను పోలీసు కేసులు నమ్ముకున్నోడు నట్టేట మునుగుతాడు...!**

**- కోడేరు, పెద్దకొత్త పల్లి తీర్పులు దీనికి ఉదాహరణ...!**

**- ఇకనైనా ప్రజలతో మమేకం అవ్వండి..**

**- రామ్మోహన్ రావ్ ను ఆల్టర్ చేస్తేనే జూపల్లి కి విలువ...!?**





**మురహరి బుద్ధారం**

**మొదటే చెప్పిన ఐ ఎన్ టి యు సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ...**

**9441739988**

**కొల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 16,2025:**

కొల్లాపూర్ నియోజకవర్గం లోనీ కోడేరు లో జరిగిన ఈ సర్పంచ్ ఎన్నికల హోరు, జోరు వచ్చిన ఫలితాలు, జూపల్లి కి ఎదురైన పరిస్థితులు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఒక్కసారిగా వాడి, వేడిని రగిలించాయి. ఎంతో మంది విద్యావంతులకు , మేధావులకు, ఉద్యోగులకు, అత్యంత సన్నిహితుడైన, ఉత్తముడైన చలపతి రావ్ ఓటమిని చవి చూడటం ఒకింత చాలా బాధాకరమైన అంశం అయినప్పటికీ కేవలం రామ్మోహన్ రావ్ పై ఉన్న వ్యతిరేకత ఈ తీర్పును ఇచ్చింది. ఇది చలపతి రావ్ ఓటమి కాదు.. నేరుగా జూపల్లి ఓటమిగా ప్రజలు, మేధావులు చర్చించుకోవడం విశేషం. అంటే రామ్మోహన్ రావ్ ను కోడేరు మండల, గ్రామ ప్రజలు ఎంత వ్యతిరేకిస్తున్నారో ఇప్పటికైనా అర్థం కావాలి. జూపల్లి భవిష్యత్తు రాజకీయాలు ఈ సందర్భంగా నైనా మారకపోతే, ఇలాగే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తే రానున్న అన్ని ఎన్నికల్లో ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని ప్రజలు ముక్కుసూటిగా సమాధానం చెబుతున్నారు. గత 2018 ఎన్నికల్లో సైతం ఇదే జూపల్లి ఓటమికి ముఖ్య కారణంగా చూపారు. మళ్ళీ ఎవరితో సంబంధం లేకుండా జూపల్లి ప్రజలతో నేరుగా కలిసి పోవటంతో ఈ 2023 గెలుపు ఒక కారణం అయ్యింది, ఇక బి ఆర్ ఎస్ పోలీసులను అడ్డం పెట్టుకొని చేసిన అరాచకాలు, తప్పుడు కేసులు, బెదిరింపులు, కబ్జాలు, దౌర్జన్యాలు అన్నింటిని కలిసి రాష్ట్ర వ్యాప్తంగా గడీల పాలనను తరిమి కొట్టాయి. అయినప్పటికీ జూపల్లి కి గెలుపును ప్రసాదించిన నియోజకవర్గ ప్రజలపై మళ్ళీ అదే కొల్లాపూర్ గడీల పాలన కొనసాగించే వైపు మొగ్గు చూపటంతో ప్రజలు భరించలేక పోతున్నారు అనేది నమ్మదగిన వాస్తవ సత్యం. దానికి అతిపెద్ద తార్కాణమే ఈ సర్పంచ్ ల ఓటమి. కావున ప్రజలు ఆశించిన పాలన కాకుండా ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో మూల్యం బారీగా తప్పదు అంటున్నారు ప్రజలు. ఇక దొంగలను తప్పుదారి పట్టించేవాళ్లతో జూపల్లి చట్టపట్టాలు సైతం మరింత చెడు ప్రభావం చూపుతున్నాయి. మంత్రిని అన్న అహం ఆవహిస్తే మేము ప్రజలం మా ఓటు తో గెలిచి మాపై నీ పెత్తనం ఎందన్న అహం ప్రజలకు సైతం అవహిస్తే 2018 ఫలితాలు పునరావృతం అవ్వటం తథ్యం అంటున్నారు కార్మికులు, ప్రజలు. ఇక మార్పులు చేర్పులు జూపల్లి వంతు, ఫలితాలు ఇవ్వటం ప్రజల వంతు.. ఇదే మీ డాక్టర్ మురహరి బుద్ధారం 9441739988 అందిస్తున్న వాస్తవ కోణం.


# ట్రాక్టర్ షోరూమ్ లో ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్


**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 17:**

ఆదిలాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐచర్ ట్రాక్టర్ షో రూమ్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు ప్రారంభించారు. బెల్లూరి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో



నూతనంగా గోదావరి మోటార్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఈ ట్రాక్టర్ షోరూమ్ ను బుధవారం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం నూతన ట్రాక్టర్ ను కొనుగోలు చేసిన రైతు కు ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ట్రాక్టర్ ను నడిపించి నిర్వాహకులను ఉత్సాహపరిచారు.







# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

**- ఫిరాయింపు ఎమ్మెల్యల తీర్పుపై కెటిఆర్**

**- రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్న హరీష్ రావు**

**హైదరాబాద్,డిసెంబర్ 17( వెలుతురు):**

ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానాల పైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయిందని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు. గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు.

ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిరచిన యాంటీ-డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం. ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు. ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం.. ఆందోళనకరంగా రూపాయి పతనం !



రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

## ఆపరేషన్ సిందూర్ వ్యవహారం

**- పృథ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు**

**- క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన**




**ముంబై,డిసెంబర్17( వెలుతురు):**

ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చవాన్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై భాజపా జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండించలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు. ఇక, భాజపా నేతల ప్రతిస్పందనల క్రమంలో చవాన్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'ఇప్పుడు దీని గురించి నేను ఇంకేమీ చెప్పాలనుకోవడం లేదు. కానీ నేను ఎలాంటి క్షమాపణ చెప్పను. దాని అవసరం లేదు. నేను ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని విలేకరులతో అన్నారు.

## ఎఎన్ఆర్ కాలేజీకి నాగార్జున 2కోట్ల విరాళం

**విజయవాడ,డిసెంబర్17( వెలుతురు):**




ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుఫున రూ.2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లేకుండా వృద్ధాప్యం - ఇది పరిపాలనా లోపమా లేక సామాజిక నేరమా?



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

**సుమారు ముప్పై నుంచి నలభై సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేసిన ఒక ఉద్యోగి రిటైర్మెంట్ రోజున తన ఇంటి ముంగిట నిలబడి ఆలోచించేది ఒక్కటే. జీవితమంతా క్రమశిక్షణతో, నియమ నిబంధనలతో, ఎన్నో ఒత్తిడులను భరిస్తూ చేసిన సేవకు ప్రతిఫలంగా మిగిలిన జీవితాన్ని గౌరవంగా గడపగలననే నమ్మకం. ఆ నమ్మకానికి ఆధారం పెన్షన్, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి రిటైర్మెంట్ అలవెన్సులు. కానీ అదే ఉద్యోగికి "మీ అలవెన్సులు ఇప్పుడివ్వలేం", "ఫైల్ పెండింగ్‌లో ఉంది", "విచారణ ఉంది" అనే మాటలు వినిపిస్తే, అతని జీవితంలో ఒక్కసారిగా చీకటి అలుముకుంటుంది.**

రిటైర్మెంట్ అనేది ఒక ఉద్యోగికి పండుగలాంటిది. ఉద్యోగ బాధ్యతల నుంచి విముక్తి పొందిన తర్వాత, కుటుంబంతో కలిసి ప్రశాంతంగా జీవించాలనే ఆశ అతనిలో ఉంటుంది. పిల్లల చదువు, పెళ్లిళ్లు, ఆరోగ్యం, అప్పులు,ఇవన్నీ రిటైర్మెంట్ అలవెన్సులపై ఆధారపడి ఉంటాయి. అలాంటి సమయంలో ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బును ఆలస్యం చేయడం కేవలం పరిపాలనా లోపం కాదు, అది ఒక మనిషి జీవితాన్ని అస్థిరం చేసే తీవ్రమైన అన్యాయం. "ఫైల్ పెండింగ్‌లో ఉంది" అనే మాటలు వినడానికి సాధారణంగా అనిపించినా, వాటి వెనుక ఉన్న బాధను అనుభవించినవాడికే తెలుస్తుంది. ఉద్యోగంలో ఉన్నంతకాలం చిన్న తప్పు చేసినా శిక్షలు, సస్పెన్షన్లు, విచారణలు ఎదుర్కొన్న ఉద్యోగి, రిటైర్మెంట్ తరువాత కూడా అదే భయంతో జీవించాల్సిన పరిస్థితి దారుణం. కొన్నిసార్లు చిన్న సాంకేతిక కారణాలు, కొన్నిసార్లు నిర్లక్ష్యం, మరికొన్నిసార్లు అవినీతి,ఈ కారణాల వల్ల ఫైళ్లు సంవత్సరాల తరబడి కదలకుండా ఉండిపోతాయి.

ఇక్కడ ఒక ముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది. ఉద్యోగంలో ఉన్నంతకాలం ఆ వ్యక్తి సేవలను పూర్తిగా వినియోగించుకున్న ప్రభుత్వం, రిటైర్మెంట్ తరువాత అతనికి చెల్లించాల్సిన చట్టబద్ధమైన హక్కులను ఎందుకు ఆలస్యం చేస్తోంది? పెన్షన్ అనేది దానం కాదు, అది ఉద్యోగి సంపాదించిన హక్కు. గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ అనేవి ప్రభుత్వం ఇచ్చే ఉపకారం కాదు, ఉద్యోగి తన శ్రమతో కూడబెట్టుకున్న సంపద.

అలవెన్సులు రాకపోవడంతో చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు అప్పులపాలవుతున్నారు. వైద్య ఖర్చులు భరించలేక ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు తమ పిల్లలపై ఆధారపడాల్సి వస్తోంది. జీవితమంతా ఇతరుల కోసం పనిచేసిన వ్యక్తి, తన చివరి దశలో పరాధీనంగా మారడం కంటే బాధాకరం ఇంకేముంటుంది?

ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి నైతిక బాధ్యత ఉంది. రిటైర్మెంట్ రోజునే అన్ని లెక్కలు పూర్తి చేసి, అలవెన్సులు సమయానికి చెల్లించే వ్యవస్థను బలోపేతం చేయాలి. విచారణలు ఉన్నా, నిర్ధారిత తప్పులు లేకపోతే కనీస పెన్షన్‌ను నిలిపివేయకూడదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉద్యోగులు శిక్ష అనుభవించడం అన్యాయం. రిటైర్డ్ ఉద్యోగి గౌరవం కాపాడటం అంటే సమాజం గౌరవాన్ని కాపాడటమే. ఈ రోజు ఒక రిటైర్డ్ ఉద్యోగికి జరిగిన అన్యాయం, రేపు ఉద్యోగంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక హెచ్చరిక. కాబట్టి రిటైర్మెంట్ అలవెన్సుల విషయంలో ప్రభుత్వం మానవీయంగా, బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యోగి జీవితాంతం నమ్మిన వ్యవస్థ, అతని చివరి దశలో అతన్ని నిరాశపరచకూడదు.ఇకప్రభుత్వ ఉద్యోగం అంటే చాలామందికి ఒక సురక్షిత ఉద్యోగంగా మాత్రమే కనిపిస్తుంది. కానీ ఆ ఉద్యోగం వెనుక ఉన్న జీవితాలను చూస్తే అది కేవలం వ ృత్తి కాదు, ఒక నిరంతర త్యాగ ప్రయాణం. పల్లెల్లో పనిచేసే ఉపాధ్యాయుడు తన కుటుంబాన్ని వదిలి దూర ప్రాంతాల్లో పనిచేస్తాడు. పోలీస్ ఉద్యోగి పండుగలు, పబ్బాలు లేకుండా విధుల్లో ఉంటాడు. రెవెన్యూ, మున్సిపల్, వైద్య, విద్యా శాఖల ఉద్యోగులు ప్రజల అసంత ృప్తిని, రాజకీయ ఒత్తిడిని భరిస్తూ పనిచేస్తారు. ఈ ఉద్యోగులందరూ తమ యువకాళాన్ని, శక్తిని, ఆరోగ్యాన్ని ప్రభుత్వ సేవకే అంకితం చేస్తారు. అలాంటి సేవకు చివర్లో ఇచ్చే భద్రతే రిటైర్మెంట్ అలవెన్స్. రిటైర్మెంట్ అలవెన్స్ అనేది ప్రభుత్వ దయ కాదు. అది ఉద్యోగి సంపాదించుకున్న హక్కు. నెల నెలా జీతం నుంచి కట్ అయిన వాటి ఫలితం. జీవితాంతం చేసిన సేవకు గుర్తింపు. వ ృద్ధాప్యంలో ఎవరి ముందు చేయి చాచకుండా, గౌరవంగా జీవించడానికి అవసరమైన ఆధారం. పెన్షన్ లేకుండా, ఆదాయం లేకుండా వ ృద్ధాప్యంలో జీవించమని చెప్పడం అంటే ఆ వ్యక్తిని మానసికంగా, సామాజికంగా శిక్షించడమే.



ముప్పై లేదా నలభై సంవత్సరాలు పని చేసిన ఉద్యోగికి రిటైర్మెంట్ అలవెన్స్ ఇవ్వకపోవడం కేవలం పరిపాలనా లోపమా అనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతుంది. ఇది లోపం కాదు, ఒక తీవ్రమైన అన్యాయం. జీవితాంతం సేవ చేయించుకుని, చివర్లో "నిబంధనలు", "ఫైళ్లు", "విచారణలు" అంటూ బాధ్యత నుంచి తప్పుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగి తప్పు చేయకపోయినా, శాఖాపరమైన లోపాల వల్ల అతను, అతని కుటుంబం శిక్ష అనుభవించాల్సి వస్తోంది.

రిటైర్మెంట్ అయిన ఉద్యోగికి ఆర్థిక భద్రత లేకపోతే, అతని కుటుంబ జీవితం పూర్తిగా కుదేలవుతుంది. పిల్లల చదువులు, వివాహాలు, వైద్య ఖర్చులు అన్నీ ప్రశ్నార్థకమవుతాయి. వయస్సు మీద పడుతున్న సమయంలో కొత్తగా ఉద్యోగం వెతకలేడు. అప్పుల కోసం, సహాయం కోసం తిరగాల్సిన పరిస్థితి అతని ఆత్మగౌరవాన్ని చిదిమేస్తుంది. జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసిన వ్యక్తి, చివర్లో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ "సార్ ఫైల్ ఎక్కడుంది?" అని అడగాల్సి రావడం కన్నా పెద్ద అవమానం ఇంకేముంటుంది?

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి గౌరవంతో జీవించే హక్కును హామీ ఇస్తుంది. ఆర్టికల్ 21 చెప్పేది కేవలం ప్రాణాలతో ఉండటం కాదు, మానవ గౌరవంతో జీవించటం. రిటైర్మెంట్ అలవెన్స్ లేకుండా ఒక వ ృద్ధ ఉద్యోగి ఎలా గౌరవంగా జీవించగలడు? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. న్యాయస్థానాలు కూడా ఎన్నో సందరాల్లో పెన్షన్ అనేది హక్కు అని, దయ కాదని స్పష్టంగా చెప్పాయి. అయినా పరిపాలనా వ్యవస్థ ఎందుకు మారడం లేదు?

చాలా సార్లు అధికారులు చెప్పే కారణాలు ఒకేలా ఉంటాయి. ఫైల్ ఆలస్యం, లెక్కల లోపం, విచారణలు, ఆడిట్ అభ్యంతరాలు. కానీ ఈ కారణాలన్నింటికీ మూలం వ్యవస్థ వైఫల్యమే. ఆ వైఫల్యానికి శిక్ష ఎందుకు రిటైర్డ్ ఉద్యోగికి పడాలి? విచారణలు సంవత్సరాల తరబడి సాగితే, ఆ మధ్య కాలంలో అతను ఎలా జీవించాలి? కనీస పెన్షన్ కూడా ఇవ్వకుండా పూర్తిగా నిలిపివేయడం ఏ న్యాయానికి సమానం? ఇలాంటి పరిస్థితులు రిటైర్డ్ ఉద్యోగిలో తీవ్ర మానసిక ఒత్తిడిని కలిగిస్తాయి. నిరాశ, భయం, అవమాన భావన అతని జీవితాన్ని వెంటాడుతాయి. వ ృద్ధాప్యంలో అనారోగ్యాలు పెరుగుతాయి. వైద్య ఖర్చులకు డబ్బు లేకపోవడం ప్రాణాంతకంగా మారుతుంది. ఇది ఒక్క వ్యక్తి సమస్య కాదు, ఒక కుటుంబం, ఒక సమాజం ఎదుర్కొంటున్న సమస్య. ప్రభుత్వం ఒక ఆదర్శ యజమాని కావాలి. ప్రైవేట్ సంస్థలు కూడా తమ ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు సకాలంలో ఇస్తున్న కాలంలో, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఎందుకు విఫలమవుతున్నాయి? ఉద్యోగి రిటైర్మెంట్ రోజునే అతనికి రావాల్సిన అన్ని అలవెన్సులు సిద్ధంగా ఉండాలి. అది ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చకపోతే, అది నైతిక వైఫల్యం మాత్రమే కాదు, రాజ్యాంగ విరుద్ధమైన చర్య. పరిష్కారం కూడా స్పష్టంగానే ఉంది. రిటైర్మెంట్‌కు ముందే అన్ని లెక్కలు పూర్తయ్యేలా వ్యవస్థ ఉండాలి. విచారణలు ఉన్నా కనీస పెన్షన్ తప్పనిసరిగా ఇవ్వాలి. అలవెన్సులు ఆలస్యం అయితే బాధ్యులైన అధికారులపై వ్యక్తిగత బాధ్యత విధించాలి. అప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది.

ముప్పై నుంచి నలభై సంవత్సరాలు సేవ చేసిన ఉద్యోగి దయ కోసం అడగడం లేదు. తన హక్కును కోరుతున్నాడు. అతనికి కావలసింది విలాసాలు కాదు, గౌరవంతో జీవించడానికి అవసరమైన కనీస భద్రత మాత్రమే. ఆ భద్రతను కల్పించడం ప్రభుత్వ ధర్మం. ఆ ధర్మం నిర్వర్తించబడనప్పుడు, ప్రశ్నించాల్సిన బాధ్యత సమాజానిదే. ఎందుకంటే ఈ రోజు రిటైర్మెంట్ అలవెన్స్ కోసం పోరాడుతున్న ఉద్యోగి, నిన్నటి మన భద్రత, విద్య, ఆరోగ్యానికి పునాది. అతనికి న్యాయం జరగకపోతే, మన వ్యవస్థకే న్యాయం జరగనట్టే.

## తెలంగాణ గంగపుత్ర యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పూస సాయి చరణ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 17:**
తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘము రాష్ట్ర కార్యాలయం లో గడప శ్రీహరి అధ్యక్షతన పూస సాయి చరణ్ ని తెలంగాణ రాష్ట్ర యువజన ఉపధ్యక్షులుగా నియమించడం జరిగిందిద

## అభివృద్ధి చేస్తున్నాడని అక్కస్సుతోనే అసత్య ఆరోపణలు

- మాజీ ఎమ్మెల్యే రెడ్య నాయక్ నాయక్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
- లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తగిన గుణపాఠం చెప్పక తప్పదు
- టీపీసీసీ నేత డాక్టర్ సగరపు ప్రసాద్



**హైదరాబాద్, వెలుతురు డిసెంబర్ 17:**
అత్యధికంగా వెనుకబడిన వర్గాలు ఉన్న డోర్నకల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తున్నాడని అకస్తోనే మాజీ ఎమ్మెల్యే రెడ్య నాయక్ ఆయనపై చేసిన అసత్య ఆరోపణలు వెంటనే వెనక్కి తీసుకోవాలని టీపీసీసీ నేత డాక్టర్ సగరపు ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెడ్యా నాయక్ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో సుదీరకాలం పనిచేసిన ఏమాత్రం అభివ ృద్ధి చేయలేదన్నారు. తను వేలాది కోట్లు సంపాదించుకోవడంతో పాటు తన కుటుంబాన్ని రాజకీయంగా అభివ ృద్ధి చేసుకోవడానికి పనిచేశారు తప్ప ఏనాడు కూడా ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. గతంలో ఓటమి చెందిన పట్టు వీళ్ళని విక్రమార్కుడిలా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ రామచంద్రనాయక్ నేడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తున్నారని క ృషి చేశారు. విద్యావంతుడైన ఎమ్మెల్యే పై ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చౌకబారు ప్రకటనలు, వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించారు.

## బీసీ రిజర్వేషన్లపై పార్లమెంటులో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలి

- బిఆర్ఎస్ పెట్టిన ప్రైవేట్ బిల్లుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దతు తెలిపాలి
- తెలంగాణ బీసీ ఎంపీలు పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల కోసం గళ మెత్తాలని తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ ఆధ్వర్యంలో నిరసన



**న్యూఢిల్లీ వెలుతురు డిసెంబర్ 17:**
బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో ప్రవేట్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందరరేగా లింగం గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బీసీ బిల్లు కు కాంగ్రెస్ బిజెపి పార్టీలు మద్దతు పలకాలని ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో అన్ని పార్టీలు జనాభాలో 56% పైగా ఉన్న బీసీలను మోసం చేస్తున్నాయని, అసెంబ్లీలో చట్టం చేసినప్పుడు అన్ని పార్టీలు మద్దతు పలికి చివరకు రిజర్వేషన్లు పెంచకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతు కోశారని అన్నారు.తెలంగాణ బీసీ ఎంపీలు పార్లమెంట్ లో బీసీ బిల్లు కోసం గళమెత్తాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామక ృష? గూడూరు భాస్కర్ వీరస్వామి తాటికొండ శ్రీనివాస చారి వి.రాజేశ్వరి వెంకటమ్మ బండి గారి రాజు గౌడ్ అనంతోజు బ్రహ్మచారి, నాయనంపల్లి శ్రీనివాస్ గౌడ్, గంగాభవాని, కడారి వెంకటేష్ వాడపల్లి మాధవ్ మేరు శ్రీ లక్ష్మీ గంగాభవాని సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# జిఆర్ఎంజి బిల్లును ఉపసంహరించాలి

- ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్



**హిమయత్ నగర్ వెలుతురు డిసెంబర్ 17:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని భావిస్తున్న వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 (విబి–జిఆర్ఎఎంజి)ను తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర కౌన్సిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. పని చేసే హక్కును కల్పించాలన్న సార్వత్రిక డిమాండ్ ఆధారిత చట్టమైన ఎంఎన్ఆర్ఇజిఎ మౌలిక స్వభావం ఈ ప్రతిపాదిత బిల్లులో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు.ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ బిల్లు, డిమాండ్‌కు తగినట్లుగా నిధులను కేటాయించాల్సిన బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వాన్ని చట్టపరంగా తప్పించేస్తోంది. హామీతో కూడిన ఉపాధిని 100 నుండి 125రోజులకు పెంచుతామన్న ప్రభుత్వ వాదన కేవలం పై మెరుగు చర్య మాత్రమేనని పేర్కొంది. వాస్తవానికి, ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయించడానికి ఈ బిల్లు ద్వారాలు తెరుస్తోంది. వ్యవసాయ పనులు ఉధ ృతంగా వున్న సమయంలో 60 రోజుల వరకు ఉపాధిని లేకుండా చేసేందుకు ప్రభుత్వాలను అనుమతిస్తున్న నిబంధన వల్ల అత్యంత అవసరమైన కాలంలో గ్రామీణ కుటుంబాలకు పనులను నిరాకరిస్తూ, పని ప్రదేశాల్లో డిజిటల్ హాజరును తప్పనిసరి చేయడం వల్ల పని నష్టం, వారి హక్కులు తిరస్కరించడం వంటి అనేక ఇబ్బందులు కార్మికులకు తలెత్తుతున్నాయి. నిధులను అందచేసే విధానంలో ప్రతిపాదిత మార్పును తీసుకురావడం ప్రధానంగా ఆందోళన కలిగిస్తోంది. వేతనాల చెల్లింపుల విషయంలో ప్రధాన రాష్ట్రాలతో 60:40 నిష్పత్తిలో పంచుకోవాలన్న ఏర్పాటును తీసుకురావడం ద్వారా ఈ బిల్లు కేంద్రం బాధ్యతను తగ్గిస్తోంది. నిరుద్యోగ భ ృతిని, అలాగే రాష్ట్రాలకు ఆలస్యమైనందుకు నష్టపరిహారం ఇవ్వాల్సిన బాధ్యతను రాష్ట్రాలకు బదిలీ చేస్తోంది. దీనివల్ల నిర?యాలు తీసుకునే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పాత్ర ఇవ్వకపోగా వాటిపై అసాధారణమైన ఆర్థిక భారాన్ని మోపుతోంది. కేంద్రం రాష్ట్రాల వారీగా వ్యయ పరిమితులను విధిస్తూ 'ప్రామాణిక కేటాయింపు' ను ప్రవేశపెట్టడం, అదనపు వ్యయాలను రాష్రాలే భరించాల్సి రావడం వల్ల ఉపాధి హామీ పథకం ప్రజల్లోకి వెళ్ళే అవకాశాలు బాగా కుదించబడతాయి, పైగా కేంద్ర జవాబుదారీతనం కూడా నీరు గారుతుంది. పైగా ఈ పథకానికి ఎంఎన్ఆర్ఇజిఎగా వున్న పేరును జి ఆర్ఎఎం జి (జి రామ్ జి)గా మార్చాలన్న నీచపు ఆలోచన వెనుక బిజెపి–ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ధోరణి ప్రతిబింబిస్తోంది. ఈ నేపథ్యంలో విబి–జిఆర్ఎఎంజి బిల్లును తక్షణమే ఉపసంహరించాలని డి హెచ్ పి ఎస్ డిమాండ్ చేస్తోంది. దీనికి బదులుగా ఎంజిఎన్ఆర్ఇజిఎను బలోపేతం చేసేందుకు రాజకీయ పార్టీలతో, కార్మిక సంఘాలతో, గ్రామీణ పేదల సంఘాలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, సార్వజనీన, హక్కుల ప్రాతిపదిక ఉపాధి హామీగా సమర్థవంతంగా దీన్ని అమలు చేసేలా చూడాలని కోరుతున్నాం.

## బిజెపి అభ్యర్థులకు ఓటేసిన గ్రామీణ ప్రజలందరికీ ధన్యవాదాలు....

- 1,2,3 విడత పంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన మేరకు ఫలితాలు వచ్చాయి...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృషా?రెడ్డి....



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 17:**
భారతీయ జనతా పార్టీ పట్ల విశ్వాసముంచి , 1,2,3 విడత పంచాయితీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించిన గ్రామీణ ఓటర్లు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు గంగాడి క ృషా?రెడ్డి తెలిపారు. మూడో విడత ఎన్నికల ఫలితాల అనంతరం గంగాడి క ృషా?రెడ్డి మీడియాకు ప్రకటన విడుదల చేశారు . గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ ల ను దీటుగా ఎదుర్కొని బిజెపి నిలిచిందన్నారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ లు బలపరిచిన అభ్యర్థులు గ్రామీణ ఓటర్లను అనేక ప్రలోభాలకు గురి చేశారని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేసి , అనేక అడ్డదారులు తొక్కిన బిజెపి బలపరిచిన అభ్యర్థులు జిల్లాలోని అనేక గ్రామపంచాయతీల్లో సర్పంచులుగా , వార్డు సభ్యులుగా, ఉప సర్పంచ్లుగా ఎంతోమంది గెలుపొందారని తెలిపారు. జిల్లా మొత్తం మీద బిజెపి కి ఆశించిన మేరకు ఫలితాలు వచ్చాయన్నారు.ఈ ఫలితాలు బిజెపి గ్రామాల్లో బలంగా ఉందనే దానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామాల అభివ ృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామంలో ఇన్నేళ్లుగా జరుగుతున్న అభివ ృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని గ్రామీణ ప్రజలంతా గ్రహించారని తెలిపారు.బిజెపి అభ్యర్థులను గెలిపించిన గ్రామాల ను మరింత అభివ ృద్ధి చేయించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నారని తెలిపారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా బిజెపి శక్తి చాటి చెబుతామన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా, బుధవారం రోజున మంచాల గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నా ప్రసన్న కుమార్ శర్మ టీపీసీసీ జనరల్ సెక్రటరీ
**మంచాల వెలుతురు డిసెంబర్ 17:**

## గరస్థ పిండ నిర్ధారణ నిరోధక చట్టం అమలు పై జిల్లా కమిటీ సమావేశం

- డాక్టర్. కే. లలితాదేవి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా




**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 17:**
గరస్థ పిండ నిర్ధారణ నిరోధక చట్టం అమలు పై జిల్లా సలహా కమిటీ సమావేశం బుధవారం రోజున రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్. కే. లలితాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అల్ట్రా సౌండ్ /స్కాన్ కేంద్రాల పనితీరు. చట్టపరమైన నిబంధనల అమలు, లింగ నిర్ధారణ నిరోధానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ కే లలిత దేవి అధ్యక్షతన విస్త ృతంగా చర్చించబడినది. ఈ సమావేశంలో జిల్లాలో కొత్తగా 19 అల్ట్రా సౌండ్ స్కాన్ కేంద్రాలు దరఖాస్తులు పరిశీలించబడ్డాయి, అలాగే ఇప్పటికి పనిచేస్తున్న 20 స్కాన్ కేంద్రాలకు సంబంధించిన రెన్యూవల్ దరఖాస్తులు కమిటీ ముందు ప్రతిపాదించడం జరిగింది. అన్ని దరఖాస్తులు పి సి పి ఎన్ డి టి చట్టంలోని నిబంధనల ప్రకారం పరిశీలించబడి అనుమతికి జిల్లా స్థాయి కాంపిటెంట్ అథారిటీ కి నిర?యం తీసుకోవాల్సిందిగా ప్రతిపాదనలు పంపించబడ్డాయి. పి సి పి ఎన్ డి టి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వంటి అక్రమ చర్యలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ లలితాదేవి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డాక్టర్ వినోద్, డాక్టర్ రాకేష్ మరియు డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదాల పరిష్కారానికి అవకాశం - 21న మల్కాజిగిరిలో జాతీయ లోక్ అదాలత్

**కుషాయిగూడ, డిసెంబర్ 17 వెలుతురు :**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీన కుషాయిగూడలోని మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్. శ్రీదేవి తెలిపారు. జిల్లాలోని అన్ని కోర్టు భవన సముదాయాల్లో ఒకేసారి ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివాదాలను స్నేహపూర్వకంగా, తక్షణమే పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్ కేసులు, వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, భూ వివాదాలకు సంబంధించిన కేసులు తదితరాలను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగకరమని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్. శ్రీదేవి సూచించారు.

## 16వ డివిజన్‌కు 'కుషాయిగూడ' పేరు పెట్టాలి

- జోనల్ కమిషనర్‌కు అభ్యంతర పత్రం సమర్పణ

**కుషాయిగూడ, వెలుతురు డిసెంబర్ 17:**
జిహెచ్ఎంసి 16వ డివిజన్‌కు కుషాయిగూడ అనే పేరును మంజూరు చేయాలని కోరుతూ కుషాయిగూడ వెలోరే అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు జోనల్ కమిషనర్ కార్యాలయంలో అభ్యంతర పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని కుషాయిగూడ వెలోరే అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ నాయకత్వంలో నిర్వహించారు.ఈ అభ్యంతరానికి మద్దతుగా పలు కాలనీల సంఘాల ప్రతినిధులు తమ తమ కాలనీల నుంచి వేరువేరుగా అభ్యంతర పత్రాలు సమర్పించారు. ఇందులో సి సి ఎస్ అధ్యక్షులు, శివసాయి నగర్ కాలనీ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాగార్జున నగర్ కాలనీ అధ్యక్షులు యావపురం రవి, సాయినగర్ కాలనీ అధ్యక్షులు సారా వినోద్ ముదిరాజ్, వైష?వి ఎంక్ లెవ్ అధ్యక్షులు గంప క ృష?, ఇంద్రనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు సారా అనిల్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో



కుషాయిగూడ వెలోరే అసోసియేషన్ తరపున కోశాధికారి చిత్తుల కిషోర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ నాలచెరువు జనార్దన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొని 16వ డివిజన్‌కు కుషాయిగూడ పేరును మార్చాలని కోరుతూ అభ్యంతరం తెలియజేశారు. స్థానికుల భావోద్వేగాలు, చారిత్రక గుర్తింపు ద ృష్ట్యా డివిజన్‌కు కుషాయిగూడ పేరు పెట్టాలని అధికారులు సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.




## 42% బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీ మౌనం - బీసీలపై రాజ్యాంగ ద్రోహం

- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 17:**
తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి, గవర్నర్ ద్వారా రాష్ట్రపతి వద్దకు చేరిన 42% బీసీ రిజర్వేషన్ల బిల్లు గడచిన పార్లమెంట్ సమావేశాల్లోనూ, ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లోనూ అజెండాలోకి రాకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం స్టేట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగబద్ధంగా అన్ని అర్హతలు ఉన్నా కేంద్రం మౌనం పాటించడం బీసీలపై జరుగుతున్న రాజకీయ నిర్లక్ష్యమని ఆయన అన్నారు. అన్ని అర్హతలూ ఉన్నా. ఢిల్లీ మౌనం ఎందుకు? కేంద్ర వైఖరిపై ఎద్దేవా : బీసీల వెనుకబాటుతనాన్ని స్పష్టంగా చూపించే కుల గణన సర్వే, డెడికేషన్ కమిషన్ నివేదిక, తెలంగాణ శాసనసభ ఆమోదం అన్నీ పూర్తయినా కేంద్ర క్యాబినెట్ నిర?యం తీసుకోకపోవడాన్ని డాక్టర్ వేణు కుమార్ తీవ్రంగా విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య బహిరంగ పోరాటాలు కనిపించినా, బీసీ హక్కుల విషయంలో మాత్రం "గల్లీలో కుస్తీ – ఢిల్లీలో స్నేహం" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. EWSకి రాజ్యాంగ సవరణ. బీసీలకు ఎందుకు లేదు? – ద్వంద్వ వైఖరిని ప్రశ్నించిన బీసీ ఫోరం : 2019లో జనాభా గణాంకాలు లేకున్నా అగ్రకులాలకు 10% EWS రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ చేసిన కేంద్రం, నేడు అన్ని శాస్త్రీయ ఆధారాలు ఉన్న 42% బీసీ రిజర్వేషన్లపై వెనుకడుగు వేయడం సామాజిక న్యాయంపై ద్రోహం అని డా. వేణు కుమార్ అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ : 42% బీసీ రిజర్వేషన్ల బిల్లును తక్షణమే పార్లమెంటులో చర్చకు తీసుకువచ్చి, తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీల హక్కుల కోసం సాగుతున్న ఉద్యమాలను మరింత ఉధ ృతం చేస్తామని, భవిష్యత్తులో రాజకీయంగా గట్టి సమాధానం తప్పదని హెచ్చరించారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి శ్రీనివాస్ నాయుడు



**గుండాల, డిసెంబర్ 17 (వెలుతురు):**
గుండాల మండలంలో బుధవారం రోజున మూడవ విడత మండలంలో కొనసాగుతున్న స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గుండాల మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి శ్రీనివాస్ నాయుడు . పోలింగ్ నిర్వహణకు తీసుకున్న భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛాయుతంగా జరిగేలా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బ ృందాలు సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రామారం గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్



**గుండాల డిసెంబర్ 17(వెలుతురు):**
స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ రామారం గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, అభివ ృద్ధి కోరుకునే అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన ఆకాంక్షించారు.

## బాల వివాహాల నిరోధక చట్టంపై అవగాహన....



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 17:**
" బాల్ వివాహ్ ముక్త్ భారత్ " వంద రోజుల ప్రణాళికలో భాగంగా కరీంనగర్లోని ఓల్డ్ హైస్కూల్లో బుధవారం రోజున బాల వివాహాల నిరోధక చట్టం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు చట్టంలోని అంశాలపై , వివాహ వయసు , అర్హతపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ , డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సాదినేని రమేష్ ప్రధానోపాధ్యాయురాలు వసుంధర , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్లు రావానే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు ప్రభుత్వం

**- విద్యార్థులకు రావలసిన 8500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి.**

**- వలిగొండలో ధర్నా - పల్లగొర్ల మోదీరాందేవ్**



**వలిగొండ వెలుతురు న్యూస్ డిసెంబర్ 17:**
విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వలిగొండ హైస్కూల్ నుండి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎం పి ఆర్. క ృష?న్న, బి సి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి లిబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల క ృష?, డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్ల మనీల్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,50, లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది. ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి. సంక్షేమ హాస్టల్సకు సొంతభవనాలు నిర్మించాలి అప్పై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి. మెస్ చార్జీలు పెంచాలి. విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవు గాని ఫోర్త్ సిటీకి మూసి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎక్కడివి ప్రభుత్వం దగ్గర మెస్సి ఫుట్బాల్ మిస్ వరల్డ్ కు కోట్ల రూపాయలు ఉంటాయి గాని విద్యార్థులకు ఇస్తానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా, 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది. ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి. ఈ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది. టీఎస్ నుండి టీజీ కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్వైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి. కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది. ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది. ఆర్ క ృష?న్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది.రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు. ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి. పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి. జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి. లేనియెడల పెద్ద ఎత్తున ఎం పి ఆర్ క ృష?న్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జిలకల క ృష?, డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, ఎడ్ల మహాలింగం యాదవ్, చల్ల మనీల్,బోళ్ల ఐలయ్య, ఉదయ్, మచ్చేందర్, చింటూ, మచ్చేస్, శ్రీలత, శ్రీలక్ష్మి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో సమబలం

**10 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్, 10 గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ విజయం**



**గుండాల, డిసెంబర్ 17 (వెలుతురు):**
గుండాల మండలంలోని 20 గ్రామపంచాయతీలకు బుధవారం జరిగిన పోలింగ్ అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ఉత్కంఠభరితమైన పోరు చోటుచేసుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సమానంగా చెరో 10 గ్రామపంచాయతీలను కైవసం చేసుకొని సమబలాన్ని ప్రదర్శించాయి.

మండల వ్యాప్తంగా హెూరాహెూరీగా సాగిన ఈ పోరులో పలుచోట్ల స్వల్ప మెజారిటీలతో అభ్యర్థులు విజయం సాధించారు. ఓటర్ల చైతన్యం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది.

గెలుపొందిన గ్రామపంచాయతీలు – అభ్యర్థుల వివరాలు:
గుండాల – (కాంగ్రెస్) దేవన బోయిన ఐలయ్య
కొమ్మాయిపల్లి – (కాంగ్రెస్) తాండ్ర నారాయణస్వామి
గురుజుబావి – (కాంగ్రెస్) వల్లాల రమేష్
గంగాపురం – (కాంగ్రెస్) కాళి మంజుల ఆంజనేయులు







సీతారాంపురం – (కాంగ్రెస్) కాలి పద్మ వెంకన్న
మరిపడిగ – (కాంగ్రెస్) గూడెపు కుమార్
నూనెగూడెం – (కాంగ్రెస్) మద్దెపురం కొండమ్మ
వస్తాకొండూరు – (కాంగ్రెస్) లింగాల అనిల్ కుమార్ గౌడ్
సుద్దాల – (బీఆర్ఎస్) గడ్డమీది మహెూదయ
అంబాల – (బీఆర్ఎస్) జక్కుల రాణమ్మ యాదయ్య
వంగాల – (బీఆర్ఎస్) చిప్పలపల్లి నరసయ్య
పాచిల్ల – (బీఆర్ఎస్) అల్లంశెట్టి మహేష్
తురకల షాపురం – (బీఆర్ఎస్) కునగళ్ల గణేష్
మాసాన్ పల్లి – (బీఆర్ఎస్) పంగ జయసుధ సతీష్ రెడ్డి
వెల్మజాల – (బీఆర్ఎస్) కురుమిళ్ళ శీను కవిత
రామారం – (కాంగ్రెస్) మచ్చ నాగిరెడ్డి
అనంతారం – (బీఆర్ఎస్) పెండ్యాల వినోద్ కుమార్
బండ కొత్తపల్లి – (కాంగ్రెస్) గద్వాల ఉపేందర్
బ్రాహ్మణపల్లి – (బీఆర్ఎస్) ఆలకుంట్ల సుధాకర్
పెద్ద పాడిశాల – (బీఆర్ఎస్) రణమళ్ళ అనిత శ్రీనివాస్ రెడ్డి

ఈ ఫలితాలతో గుండాల మండలంలో రాజకీయంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ తారాస్థాయికి చేరినట్టు స్పష్టమైంది.

# బాపూజీపై నిజంగా గౌరవరం ఉంటే పేరు మార్పే కాదు ఉపాధికి 2.50 లక్షల కోట్ల నిధులు ఇవ్వాలి

**- ఆధార్ అనుసంధానం, రెండు పూటలా హాజరు, KYC లాంటి వాటిని రద్దు చెయ్యాలి**

**- పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి కల్పన జరగాలి, ఉపాధి హామీని నిర్వీర్యము చేసే వైఖరి విరమించుకోవాలని**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య**




**నల్లగొండ జిల్లా వెలుతురు డిసెంబర్ 17:**
మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమేనని పేరు మార్పు వల్ల పేదలకు ఒరిగేదేమీ లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అన్నారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నీరుగార్చడానికి పేదలకు దూరం చేయడానికి కుట్ర చేస్తుందని ఆయన అన్నారు ఆధార్ అనుసంధానం పేరుతో ఈ కేవైసీ పేరుతో రెండు పూటల హాజరుతో ఇప్పటికే దేశంలో కోట్లాది జాబు కార్డులు తొలగించారని ఇది రాను రాను ఉపాధి హామీ పథకాన్ని పేదలకు దూరం చేయడమేనని ఈ పథకం ద్వారా కోట్లాదిమంది గ్రామీణ పేదలు పనులు చేసుకుంటున్నారని ఇది పెరుగుతున్న తర్లకి అనుగుణంగా రోజుకు 700 రూపాయల వేతనం ఇచ్చి సంవత్సరానికి ?200 పని కల్పించి బడ్జెట్లో 250000 కోట్లు కేటాయించి పనులు కల్పించాలని కాంతయ్య డిమాండ్ చేశారు ఉపదామి చట్టంలో చేస్తున్న సమూల మార్పులను కేంద్రం వెనుక తీసుకోవాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## పల్లె ప్రజల్లో కెసిఆర్ సిఎం కావాలన్న ఆకాంక్ష

**- సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం: హరీష్ రావు**

**సిద్దిపేట,డిసెంబర్ 17( వెలుతురు):**
కేసీఆర్ సీఎం కావాలని.. బీఆర్ఎస్ మళ్లీ రావాలని ప్లలె ప్రజలు తీర్పునిచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాని తెలిపారు. సిద్దిపేట జిల్లా నాంచారుపల్లి బీజేపీ సర్పంచ్ నరసింహారెడ్డి ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దకోడూరుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కపట నాటకాలకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు.. అది సబ్‌కా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు.. పేదల పథకాలకు ఎసరుపెట్టే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు. మహిళలకు రూ.55 వేలు, వృద్ధులకు రూ.44 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని అన్నారు.

# చర్లపల్లి డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్

**- జిహెచ్ఎంసి పునర్విభజన అశాస్త్రీయం - అల్ పార్టీ నేతల వినతి**



**చర్లపల్లి, డిసెంబర్ 17 వెలుతురు :**
జిహెచ్ఎంసి డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ చర్లపల్లి అల్ పార్టీ నాయకులు కాప్రా సర్కిల్ డీసీ జగన్, డీసీపీ క ృష?మోహన్‌లకు వినతిపత్రం అందజేశారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో గతంలో ఉన్న బిఎన్ రెడ్డి నగర్, మహాలక్ష్మి నగర్, భరత్ నగర్ ప్రాంతాలను నూతనంగా ఏర్పాటైన చక్రీపురం, శక్తి సాయి నగర్ డివిజన్లలో విలీనం చేయడం అన్యాయమని నేతలు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యం, పరిపాలనా సౌలభ్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతాలను పునఃపరిశీలించి తిరిగి చర్లపల్లి డివిజన్‌లోనే కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్ పార్టీ నాయకులు రుద్రగోని రాంచందర్ గౌడ్, బూడిద శ్రావణ్ కుమార్ గౌడ్, గడ్డం యాదగిరి, కొమ్ము నర్సింగ్ రావు, బిజ్జ ఆనంద్ రాజ్ గౌడ్, పల్లపు మల్లేష్, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామ సర్పంచ్‌గా మేకల మేరీ ఆనంద్ ఘన విజయం

**- హామీలన్నీ నెరవేరుస్తా - గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు**




**అడ్డగూడూర్ (ధర్మారం), డిసెంబర్ 17 (వెలుతురు):**
ధర్మారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన మేకల మేరీ ఆనంద్ ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ధర్మారం గ్రామంలో మొత్తం 8 వార్డులు ఉండగా, అందులో 7 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెంబర్లుగా విజయం సాధించారు. మిగిలిన ఒక వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. సర్పంచ్‌గా మేకల మేరీ ఆనంద్‌ను గెలిపించాలని గ్రామ ప్రజలు కోరుకున్న ఆకాంక్ష నెరవేరినట్లు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మేకల మేరీ ఆనంద్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ అభివ ృద్ధే ప్రధాన లక్ష్యమని, ధర్మారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరున క ృతజ్ఞతలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో చేపట్టే అభివ ృద్ధి కార్యక్రమాల్లో కూడా ప్రజల సహకారం కోరారు. ఎమ్మెల్యే మందుల శామ్యూల్ నాయకత్వంలో ధర్మారం గ్రామాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్దామని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ఆమోదం

**- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,డిసెంబర్ 17( వెలుతురు):**
విద్యుత్‌శాఖలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ డిస్కంను ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడో డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను బుధవారం విడుదల చేసింది. వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల నిర్వహణ, అలాగే ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం ఈ డిస్కం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఉన్న తెలంగాణ సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లతో పాటు ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. దీనివల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాల అమలును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుపై గతంలోనే కేబినేట్‌లో నిర్ణయించారు. దీనిద్వారా విద్యుత్ వినియోగాన్ని లెక్క కట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

# పాత సామాన్ల డంపింగ్ అగ్నికి ఆహుతి

**సిద్దిపేట,డిసెంబర్ 17( వెలుతురు):**
సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఓ పాత ఇనుప సామాన్ల డంపింగ్ యార్డులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డంపింగ్ యార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. రూ.లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకొని క్షణాల్లో ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ÷ర్ఇరజిన్లతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# భూపాలపల్లిలో కూలిన చెక్ డ్యామ్

**జయశంకర్ భూపాలపల్లి,డిసెంబర్ 17( వెలుతురు):**



మల్హర్ రావు మండలం వల్లెకుంట గ్రామ పరిసరాల్లో మానేరుపై నిర్మించిన చెక్ డ్యాం కొద్దిమేర కూలిపోయింది. 10 మీటర్ల మేర చెక్ డ్యాం గోడ కూలింది. ఫలితంగా నీరంతా దిగువకు వృథాగా పోతోంది. ఘటన జరిగిన సమయంలో చేపలు పడుతున్న ఇద్దరు మత్స్యకారులు ప్రవాహ ఉధృతికి కొద్దిదూరం కొట్టుకుపోయారు. తర్వాత ఈదుకుంటూ ఒడ్డుకు చేరడంతో వారికి ప్రాణాపాయం తప్పింది.

# తిరుమల నగర్ కాలనీలో ట్రాఫిక్ కష్టాలు

**- రోడ్డు దాటాలంటే భయం అతివేగంతో వాహనదారుల హల్చల్...**

**- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్**



**కాప్రా, డిసెంబర్ 17 (వెలుతురు):**
కాప్రా సర్కిల్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తిరుమల నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెలఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ గోడును అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా శనివారం సంతకు వెళ్లే సమయంలో రోడ్డు దాటడం మహిళలు, వ ృద్ధులకు నరకప్రాయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ రహదారులపై ఎక్కడా స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు అతివేగంతో దూసుకెళు ్తన్నాయని తెలిపారు. దీని కారణంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాలనీ ప్రతినిధుల ఫిర్యాదుపై కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు సానుకూలంగా స్పందించారు. కాలనీలో ట్రాఫిక్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాహనాల వేగ నియంత్రణకు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ కాలనీ అధ్యక్షుడు పి. మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, డి.ఎల్. ప్రసాద్, రవి, ప్రభు, కరుణాకర్, సత్యనారాయణ, రమణ గుప్త, లక్ష్మణ్ గుప్త, శేఖర్, క ృష?మోహన్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం చేసిన కాట దంపతులు

**- సర్పంచులు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి..**

**పటాన్‌చెరు వెలుతురు డిసెంబర్ 17:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలంలోని గ్రామ పంచాయతీలకు మొదటి విడత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులు సర్పంచులుగా విజయం సాధించగా సర్పంచులతో పాటు వార్డు మెంబర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గార్లు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి విడత స్థానిక ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గెలిచిన కాంగ్రెస్ సర్పంచులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచుల గెలుపు వెనుక పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి క ృషి మరువలేనిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజల ద ృష్టికి తీసుకుపోవాలి అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను



పొందాలి అన్నారు. సేవాగుణంతో పని చేసే వారికి ప్రజల గుర్తింపు ఉంటుంది అని గుర్తు చేశారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులేనని, గ్రామ పాలనలో వారందరి సేవ వెలకట్టలేనిదని, మీతో పాటు నేను గ్రామాల ప్రగతి లక్ష్యంగా నిరంతరం పని చేస్తాము అన్నారు. ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని వారందరూ సమయాభావంతో ఉండి గ్రామాల్లో మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు.

# చౌకంపల్లి బిఆర్ఎస్ అండ్ బీజేపీ కూటమి అభ్యర్థి దేశముఖ్ సంతోష్ కుమార్ గెలుపు

*ఓటు వేసిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప దంపతులు*









**కంగ్టి మండలం వెలుతురు డిసెంబర్ 17:**
కంగ్టి మండలం, గ్రామం చౌకంపల్లి బిఆర్ఎస్ అండ్ బీజేపీ కూటమి అభ్యర్థి దేశముఖ్ సంతోష్ కుమార్ గెలుపు, టోటల్ పోలింగ్ 1003 మరియు 156 ఓట్ల ఆధిక్యం సాధించిన కూటమి, మొత్తం 8 వార్డులకి 7 వార్డులు ఘన విజయం మరియు సంబరాల్లో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు

# పంచాయితీ ఎన్నికల్లో సింబల్ ఉంటే దుమ్ము రేగేది

**- రెండేళ్లలోనే ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత**

**- గెలిచిన సర్పంచ్‌ల సన్మానంలో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్**



**మహబూబ్‌నగర్,డిసెంబర్ 17 వెలుతురు:**
రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మండిపడ్డారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు మించి సర్పంచ్ స్థానాలను గెలవ లేదన్నారు. తమ పార్టీ అభ్యర్థులకు సింబల్ ఉంటే అధిక స్థానాలు కైవసం చేసుకునే వాళ్లమని చెప్పారు. గ్రామాలకు వచ్చే నిధులు ఎవ్వరు ఆపలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యే సరికి.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగారన్నారు. ఎమ్మెల్యేలు చెప్పే మాటలు అబద్ధమని పేర్కొన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు గెలుపొందిన గ్రామాలకు నిధులు ఇవ్వకుండా ఆ ఊర్లోకి ఎమ్మెల్యేలు అడుగు పెట్టగలరా? అంటూ ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ సత్తా చాటాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గెలిచే అభ్యర్థులను బరిలో నిలబెట్టి కలిసికట్టుగా పని చేద్దామని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లాకు రెండేళ్లలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదంటూ పెదవి విరిచారు. మన జిల్లాకు అన్నం పెట్టేది పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా ఈ ప్రాజెక్టును నిలిపేశావరంటూ రేవంత్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ సన్మాన సభకు భారీ ఎత్తున కేడర్ రావడం బట్టి చూస్తే.. బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రాబోతుందనడానికి ఇదే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సభకు వచ్చిన క్యాడర్‌ను చూస్తే.. తన కడుపు నిండిపోయిందని చెప్పారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు మెంబర్లు, సర్పంచ్‌లకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి పాలైన అభ్యర్థులు ఎవ్వరూ బాధపడ వద్దంటూ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మీరే సర్పంచ్‌లుగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరు సంతోషంగా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటే.. జిల్లాలోని మొత్తం 12 స్థానాలను నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని గుర్తు చేశారు. కానీ ఈ జిల్లాకు సీఎం రేవంత్ చేసిందేమీ లేదన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ముందుకు కదలడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో పని చేసినట్టుగానే అసెంబ్లీ ఎన్నికల్లో పని చేయాల్సి ఉందంటూ కేడర్‌కు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేద్దామని పార్టీ నేతలకు ఆయన సూచించారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

**- పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల**

**అమరావతి,డిసెంబర్ 17 వెలుతురు:**
మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జీతో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్దంగా జరగాల్సిన మెజిస్టీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

# గన్నవరంలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,డిసెంబర్ 17 వెలుతురు :**
రాష్ట్రంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా..మార్పు కనిపించడం లేదు.. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న పోలీసుకలు మాఫియా సవాల్ విసురుతోంది. . పోలీసులు ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహించి గంజాయిని తరలించే ముఠాను అడ్డుకుని అరెస్టులు చేస్తున్నారు. తాజాగా గన్నవరంలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకుని భారీగా గంజాయిని సీజ్ చేశారు. కృష్ణా జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. గన్నవరంలోని బీబీ గూడెం అండర్ పాస్ వద్ద పోలీసులు బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి వెంటనే అడ్డుకున్నారు. దాదాపు 112 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న మహారాష్ట్ర పూణెకు చెందిన దీపక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ÷ుల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు పూర్వాపరాలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరించారు. సాధారణ వాహన తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నామని ఎస్పీ తెలిపారు. పెనమలూరులో కూడా గంజాయి ప్యాకెట్లు పార్శిల్ చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్ వెల్లడించారు.

# వరుసగా మూడోరోజూ నష్టాలు

**- నష్టాలతో ముగిసిన సూచీలు**

**ముంబై,డిసెంబర్ 17 వెలుతురు:**
దేశీయ సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాలనే చవిచూశాయి. బుధవారం ఉదయం లాభాల్లోకి వచ్చిన సూచీలు చివరకు నష్టాలతోనే రోజును ముగించాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ పడిపోతుండడం, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లను వెనక్కి లాగాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (85, 679)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కిందకు దిగ జారింది. ఒక దశలో 84, 889 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే ఆ తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ కిందకు దిగివచ్చింది. చివరకు సెన్సెక్స్ 120 పాయింట్ల నష్టంతో 84, 559 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 41 పాయింట్ల నష్టంతో 25, 818 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఏపీఎల్ అపోలో, హిందుస్థాన్ జింక్, శ్రీరామ్ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, పాలీక్యాబ్, కోల్గేట్, పీబీ ఫిన్‌టెక్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.38గా ఉంది.

# దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

**- జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 వెలుతురు :**
ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

# సోనియా గాంధీ

## భారత ప్రజాస్వామ్యం చరిత్రలో ఒక నిర్ణయాత్మక నాయకత్వం



*సోనియా గాంధీ భారత రాజకీయ చరిత్రలోనే కాదు, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో కూడా ఒక కీలక, దీరికాల నాయకత్వ ప్రతీకగా నిలిచారు. ఆమె దీర రాజకీయ ప్రయాణం, త్యాగం, సంక్షోభ సమయంలో పార్టీని కాపాడిన తీరు, యూపీఏ ప్రభుత్వాల రూపకల్పనలో పోషించిన పాత్ర భారత ప్రజాస్వామ్యానికి ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.*

### రాజకీయ రంగప్రవేశం - త్యాగం నుంచి నాయకత్వం వరకూ

రాజీవ్ గాంధీ హత్య అనంతరం దేశమంతా ఆమెను నేరుగా ప్రధాని పదవికి రావాలని కోరినా, ఆ బాధ్యతను స్వీకరించకుండా వ్యక్తిగత జీవితాన్ని ముందుకు తీసుకెళ్లిన తీరులోనే ఆమె స్వభావం, త్యాగబుద్ధి ప్రతిఫలిస్తుంది. కాంగ్రెస్ తీవ్ర బలహీన స్థితిలో ఉన్న సమయంలో, 1990ల చివర్లో పార్టీ ఆహ్వానం మేరకు ఆమె ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి, కొద్దికాలంలోనే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ బాధ్యతలు స్వీకరించింది.

ఈ దశలో ఆమె పాత్ర ప్రధానంగా చిందరవందరగా ఉన్న పార్టీని మళ్లీ ఐక్యపరచడం, వర్గపోరాటాలను అదుపులో పెట్టడం, గ్రాస్‌రూట్ స్థాయిలో కేడర్‌కు నమ్మకం, ఉత్సాహం నింపడమని చెప్పవచ్చు. 1998లో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆధికారికంగా ఎన్నికయిన సోనియా గాంధీ పార్టీ నిర్మాణ, కేడర్ శిక్షణ, ఎన్నికల్లో సంఘీభావానికి ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించారు.

### కాంగ్రెస్ పునరుజ్జీవనం - 1999 నుంచి 2004 వరకు

1999లో సోనియా గాంధీ బెళ్ళారి, అమేథీ నుంచి లోక్‌సభకు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలవంతమైన ఎక్కువ సాధారణ జనాభా ఆధారంతో ఇండియన్ నేషనల్ కాన్ఫిరెన్స్ సమీక్షానికి లేని లాక్ సభాలో ఎక్కువ సీట్‌లను గెలిచి, ఎటీఎం డెమోక్రటిక్ ఫ్రంట్‌తో సహా ఎక్కువ రాజకీయ పక్షాల సపోర్టుతో ఎటీఎం ఏర్పాటుకు సిద్ధమయింది. ఈ రోజుల్లో కాంగ్రెస్ బలం, ఎన్నికల్లో విజయం, ఆ ఆధారంపై ఇటలీ జాతీయ హక్కుల ఆందోళనల్లో సోనియా గాంధీ నాయకత్వ కీలక భూమిక అర్ధమయ్యింది.

2004లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. కీలక మిత్రపక్షాలను తన వైపు తిప్పుకోవడం, మానవ హక్కులు, సామాజిక న్యాయం, లౌకిక విలువలపై స్పష్టమైన ధోరణి చూపడం ద్వారా విభిన్న భావజాల గల చిన్నా-పెద్ద పార్టీలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆమెకు ఉన్న సమన్వయ సామర్థ్యం స్పష్టమైంది.

తాను ప్రధానమంత్రి అయ్యే పరిస్థితి వచ్చినప్పటికీ, ఆ పదవిని తిరస్కరించి, డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ముందుకు తీసుకొచ్చిన ఆ నిర్ణయ ప్రజాస్వామ్య నిర్ణయం గ్రహణ పద్ధతిలో ఆమెకు ఉన్న నమ్మకాన్ని, పక్ష సర్వోన్నతమైన దృష్టిభంగిని స్పష్టమైనవిధంగా ప్రదర్శించింది. ఈ నిర్ణయం ఆ దేశానికి, ప్రపంచానికి సందేశమిచ్చింది - ప్రజాస్వామ్య సూత్రాలు, సంస్థాగత ఎన్నికల ప్రక్రియలు వ్యక్తిగత ఆకాంక్షల కంటే ముఖ్యమని చెప్పిన సంద్రభానికి భిన్నంగా పనిచేస్తోంది.

### యూపీఏ పాలన - సామాజిక న్యాయం, సంక్షేమ దిశ

యూపీఏ పాలన కాలంలో (2004-2014, 2015-2019) రూపుదిద్దుకున్న కీలక సంక్షేమ, హక్కుల చట్టాల వెనుక సోనియా గాంధీ మార్గదర్శకత్వం కనిపిస్తుంది] ఈ సమయంలో అమలు చేయబడిన పథకాలు:

#### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA):

ఈ చట్టం గ్రామీణ జనాభాకు కనీసం నూరు రోజుల ఉపాధి హామీ ఇస్తూ, పేదరికం తగ్గించడంలో కీలక పాత్ర వహించింది. సోనియా గాంధీ ఈ కార్యక్రమానికి దిక్కు నిర్దేశన చేశారు.

#### సమాచార హక్కు చట్టం (RTI):

ప్రజా సమాచారాధికారానికి నిబంధనలు ఏర్పాటు చేసిన ఈ చట్టం సుచిన్న ప్రశాసనకు, నిరీక్షణకు కారణమైంది.

#### జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్:

గ్రామీణ ఆరోగ్యసేవలను బలోపేతం చేసిన ఈ కార్యక్రమం ఆమె నాయకత్వంలో ఫలవంతమైనది.

మధ్యాహ్న భోజన పథకం బలోపేతం:

పాఠశాల బాలలకు పోషకాహారం హామీ చేయడంలో ఈ సంస్థ కీలక వ్యక్తిత్వం నిభాహించింది.

#### నగర పునరుద్ధరణ మిషన్:

నగర పరిధిలో పేద జనాభాకు సరైన నివాసం, కీలక సేవలు కల్పించిన ఈ కార్యక్రమం ప్రభుత్వ సంకల్పనలో ఆమెకు ఉన్న ప్రతిబద్ధతను ప్రదర్శించింది.

ఆలోచనా స్థాయిలో, పేదల హక్కులు, మహిళల సశక్తీకరణ, సామాజిక అణచివేతకు లోనైన వర్గాల కోసం కట్టుదిట్టమైన రక్షణలు వంటి అంశాలపై ఆమె నిలకడైన వైఖరి ఈ విధానాలలో ప్రతిబింబించింది.

### కీలక రాజకీయ ఘట్టాలు

సోనియా గాంధీ 1999 నుంచి ప్రస్తుతానికి (2025) కాంగ్రెస్ పార్టీని ఐక్యపరచి, యూపీఏ ప్రభుత్వాల ఏర్పాటు, సంక్షేమ చట్టాల అమలు, ప్రతిపక్ష నాయకత్వంలో కీలక పాత్ర పోషించారు:

**1999:** బెళ్ళారి, అమేథీ నుంచి లోక్‌సభకు గెలిచి, ప్రతిపక్ష నేతగా కీలక పాత్ర చేపట్టారు.

**2004:** యూపీఏ ఏర్పాటుకు నాయకత్వం ఇచ్చారు. ప్రధాని పదవి తిరస్కరించి డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ప్రతిపాదించారు. రాయ్‌బరేలీ నుంచి గెలిచారు.

**2009:** యూపీఏ-2 ప్రభుత్వం ఏర్పాటుకు సంగ్రహణ వహించారు. MGNREGA, RTI, ఆరోగ్య మిషన్‌ల అమలు త్వరితమైంది.

**2010:** కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నాలుగోసారి ఎన్నిక - పార్టీ చరిత్రలో దీరికాల నాయకురాలు.

**2014-2019:** రాయ్‌బరేలీ నుంచి గెలుపులను నిరంతరం సాధించారు. ప్రతిపక్షంగా బిజెపి పై రాజ్యాంగ విమర్శలు చేశారు.

**2017-2019:** అధ్యక్ష పదవి రాహుల్ గాంధీకు ఇచ్చారు. కానీ 2019లో పార్టీ సవాళ్ల నడుమ తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

**2024:** రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యురాలుగా నామినేషన్ పొందారు, ఈ దశలో కూడా పార్టీ, దేశ విషయాలకు క్రియాశీలమైన పాత్ర నిర్వహించారు.

**2025:** కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఇందిరా గాంధీ భవన్ ఉదీకరణలో అధ్యక్ష పదవిలో పాత్రపోషించారు. రాజ్యాంగ విలువలపై బిజెపి పై సంచలన విమర్శలు చేశారు.

### కాంగ్రెస్ అంతర్గత ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ

బలహీనత, పరాజయాల కాలంలో కూడా సోనియా గాంధీ పార్టీని విడువకుండా, అంతర్గత విభేదాల సమయంలో సంభాషణకు తలుపులు మూసుకోకుండా, ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడే ప్రయత్నం ఆమె నాయకత్వంలో కొనసాగింది.

ఒకదశలో కాంగ్రెస్ బలహీనపడుతూ ఉండగా కూడా, దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, మైనారిటీ హక్కులు, ప్రెస్ స్వేఛ్ఛవంటి అంశాలపై ఆమె తీసుకున్న బహిరంగ రాజకీయ స్థైర్యం, ప్రతిపక్ష ఏకతకు దారితీసే ప్రయత్నాలు గమనార్హం. పరాజయ బాధ్యతను భుజాన వేసుకుని కూడా, తరం మార్పుకు దారినీ, యువ నాయకత్వానికి అవకాశం ఇస్తూ పార్టీని ముందుకు నడిపించే ప్రయత్నం చేశారు.

### దేశానికి చేసిన సేవ - చరిత్రలో స్థానం

సోనియా గాంధీ సేవను ఒక రాజకీయ కుటుంబ వారసురాలి పాత్రగా మాత్రమే కాకుండా భారత ప్రజాస్వామ్య చరిత్రలో సంక్షోభకాలంలో పార్టీని, ప్రభుత్వ నిర్మాణాన్ని, ముఖ్యంగా సంకీర? రాజకీయాలను స్థిరత్వపు దిశగా నడిపించిన నాయకురాలిగా చూడాలి. అధికారం కంటే బాధ్యతకు, పదవుల కంటే ఆలోచనా ధోరణికు, వ్యక్తిగత ఎదుగుదల కంటే పార్టీ-దేశ ప్రయోజనాలకు ప్రాముఖ్యం ఇచ్చిన నాయకత్వం ఆమెది. కాంగ్రెస్ పార్టీ బలహీనమైనప్పుడు, అది నిర్లిప్త అభిరుచిలతో సాధారణీకరణకు గురితిన్నప్పుడు, సోనియా గాంధీ నాయకత్వం దాన్ని తిరిగి సంస్థాగత శక్తిగా మార్చడానికి పరి?క్రమించారు. ఈ దేశ ప్రజాస్వామ్య ప్రయాణానికి, ముఖ్యంగా సామాజిక న్యాయం, పేదల హక్కులు, మానవ సంరక్షణ, లౌకిక విలువల రక్షణకు సోనియా గాంధీ గారి సేవలు ఒక ప్రత్యేక అధ్యాయంగా, చరిత్రలో చిరస్థాయిగా నిలిచే సేవలుగా గుర్తుంచుకోవాలి.

# మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు ధారాదత్తం

- జగన్ హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభం
- పేదలకు వైద్యం అందుబాటులోకి తేవాలన్న లక్ష్యం
- వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**అమరావతి,డిసెంబర్17( వెలుతురు):** మాజీ సీఎం వైఎస్ జగన్ విజన్‌తో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి ఉండాలన్నది సంకల్పించారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు వస్తే ఆరోగ్యశ్రీ ఖర్చులు తగ్గుతాయని జగన్ భావించారన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేట్ పరం అయితే ప్రభుత్వం ఉండి ఏం లాభం అని.. ఇది పీపీపీ కాదు, పెద్ద స్కామ్ అన్ని ÷ర్ అయ్యారు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.'వైఎస్ జగన్ చాలా కృషి చేసి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేట్ పరం చేస్తానంటుంది. ప్రైవేటుపరం అయిపోతే పేదల పరిస్థితి ఏంటి?. విద్య, వైద్యం పూర్తిగా ప్రవేటు అయిపోతే ప్రభుత్వం ఉండి ఏం లాభం?. ప్రైవేట్ అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పడం దారుణం. ప్రైవేట్ వాళ్ళు ఎందుకు సర్వీస్ చేస్తారు?. సొంతగా సర్వీస్ చేస్తే పర్లేదు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టాక ఏంటి?. ఇది పీపీపీ కాదు పెద్ద స్కాం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. విభజన తర్వాత ఇంత స్పందన రావడం ఇదే మొదటిసారి. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ 1.4 కోట్ల సంతకాలు వచ్చాయి. ప్రజల స్పందనకి చంద్రబాబు కొంచం తగ్గారు. ప్రభుత్వ అనే పేరు ఉంటుంది అంటున్నాడు. పేరు ఒక్కటే ఉంటే ఏమి ఉపయోగం.. అన్ని ఇచ్చి ప్రైవేటుకి ఇవ్వడం ఏంటి?. రాష్ట్రంలో చాలా మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రభుత్వం నడపడం లేదా?. రెండేళ్లు జీతాలు ఇస్తాం అంటున్నారు.. వాటికి అయ్యే ఖర్చుతో కాలేజీలు పూర్తి చెయ్యండి. ఏ విద్యార్థి అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదవాలని కోరుకుంటారు. అవసరం లేకపోయినా చంద్రబాబు ప్రైవేటీకరణను నెత్తిన పెట్టుకున్నాడు' అని సజ్జల మండిపడ్డారు. 'సీఎం చంద్రబాబు సిద్దాంతమే ప్రవేటీకరణ. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. చంద్రబాబు ఇక్కడితో ఆగడు పీహెచ్సీలు కూడా ప్రయివేటుకు ఇస్తాను అంటాడు. చంద్రబాబు రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాడు. కోటి నాలుగు లక్షల 11 వేల సంతకాలు వచ్చాయి. బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేసినట్టే ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని చంద్రబాబు గౌరవించాలి.. కావాలి అంటే క్రెడిట్ నువ్వే తీసుకో. చంద్రబాబుకి క్రెడిట్ చోరీ చెయ్యడం అలవాటే కదా. చంద్రబాబు ఈ వయసులో ప్రజల ఉసురు పోసుకోవద్దు.. నిర్ణయం మార్చుకో. మిగిలిన రంగాల్లో ప్రైవేటీకరణ వేరు.. మెడికల్ కాలేజీలు వేరు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే. రోడ్లు పీపీపీలో జరుగుతున్నాయి, అందుకే టోల్ టాక్స్ భారీగా వసూల్ చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వస్తుంటే చార్జీల కంటే టోల్ టాక్స్ ఎక్కువ అవుతుంది. ప్రజలు సంతకాలు చేశారో లేదో ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోండి. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం మంత్రులకి ఉందా?' అని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.

# వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

- 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల
- లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు సూచన




**అమరావతి,డిసెంబర్17( వెలుతురు):** వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు.

2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు. దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీరియస్

- వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడం దారుణం
- దీనిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్న సిఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 17( వెలుతురు):** జిల్లా కలెక్టర్ల సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడంపై మండిపడ్డారు. దీనిని ఎవ్వరూ అలసుగా తీసుకోవడానికి వీలు లేదన్నారు. గత ఏడాదికి సంబంధించి ప్రతి ఒక్కరి అటెండెన్స్ తన వద్ద ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒక గంట రాలేదు, ఒక రోజు రాలేదు.. అత్యవసరం అయితే ఓకే అని తెలిపారు. ఫీల్డ్ విజిట్‌కి వెళ్లితే ఆ విషయాన్ని ముందుగా కార్యాలయ సిబ్బందికి తెలియజేయాల్సి ఉందన్నారు. అలవాటుగా విధులకు రాకుండా ఎవరు ఉంటున్నారో వారిని గైడ్ చేయాల్సి ఉందని చెప్పారు. అప్పటికి వారు సెట్ కాకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని చెప్పారు. అలవాటుగా మారితే చూస్తే ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. వారి అటెండెన్స్‌ను పర్యవేక్షించాలంటూ జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. మనం ఏ పనిచేస్తున్నా వివరాలు సమగ్రంగా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. అనుకున్న సమయానికి లక్ష్యాలు నెరవేరేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. పలు అంశాలపై కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. నిరంతరం నేర్చుకునే పనిలోనే ఉండాలి. మంచి ఆలోచన ఎవరు ఇచ్చినా స్వీకరిద్దాం. చేసే పనిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. మెరుగైన ఫలితాలు వచ్చే వాటికి ప్రాధాన్యత ఇస్తున్నా. నిర్దేశిరచిన లక్ష్యాలకు అనుగుణంగా ఎలా పనిచేస్తున్నాం అనేది ముఖ్యం. మనం చేసే పని వల్ల ప్రజలు మనతో కలిసి వస్తున్నారా? లేదా? అనేది గమనించాలి. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కోర్టు కేసులను దాటుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంతకుముందు డీఎస్సీ పెట్టాం.. దానికి కూడా ఇలాగే గందరగోళం సృష్టించారు. బాధ్యత కలిగిన ప్రభుత్వమంటే అధికారాలు దుర్వినియోగం కాదు.. సద్వినియోగం కావాలి. అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందించే ప్రయత్నం చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. ఇకపోతే పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయాలని దిశానిర్దేశర చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ.. దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్న సీఎం.. దీనిని తిరిగి గేరప్ చేసి అగ్ర స్థానానికి చేర్చాలని అన్నారు. రూ.70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు


## ఓయాసిస్ జనని యాత్ర వరంగల్



**వరంగల్, డిసెంబర్ 17 ( వెలుతురు)**

భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వరంగల్ చేరింది. టైర్ I, ఈ, III ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న వేళ ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సలహాలు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, వీర్య పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందిస్తున్నారు. ఫోర్ట్ వరంగల్ తర్వాత ఈ జనని యాత్ర, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, జమ్మికుంట, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లి మరింత మంది ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. డా. దుర్గా జి.రావు, మెడికల్ డైరెక్టర్ & కో-ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది." అని వ్యక్తపరిచారుపుష్కరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరించుతున్నాం. ప్రతి జంట సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారుడా. కావ్య రావు జలగం, రీజినల్ మెడికల్ హెడ్ & ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం." అని అన్నారు. 2009లో స్థాపించిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, భారతదేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో అగ్రగామి రీప్రొడక్టివ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్. శాస్త్రీయ నైపుణ్యం, నైతిక వైద్యపద్ధతులు, అత్యున్నత IVF విజయశాతాలతో ప్రసిద్ధి చెందిన ఓయాసిస్, ఇన్నాళ్లుగా అనేక కుటుంబాలకు ఆరోగ్యకరమైన బిడ్డలను అందించిందని చెబుతోంది. పురుషులు, మహిళల కోసం ఐవీఎఫ్, ఐయూఐ , ICSI , ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి విస్తృత సేవలను ఆధునిక ల్యాబ్ టెక్నాలజీ, వ్యక్తిగత సంరక్షణ, సంపూర్ణ వెల్‌నెస్ సహకారంతో అందిస్తోంది.

## హడ్కో నుంచి 5 వేల కోట్ల రుణం




**హైదరాబాద్, డిసెంబర్ 17 ( వెలుతురు)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులను వేగవంతం చేస్తోంది. ఇందుకోసం హడ్కో నుంచి ప్రభుత్వం రూ. 5 వేల కోట్ల రుణాన్ని సమీకరించింది. ఈ నిధులతో నిలిచిపోయిన పాత బిల్లులను త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. వచ్చే మార్చి 31 నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలకు గ్రీన్ చానెల్ ద్వారా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లలోకి డబ్బులు నేరుగా వెళ్లనున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక వనరుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం హడ్కో నుండి రూ. 5 వేల కోట్ల భారీ రుణాన్ని తీసుకుంది. ఈ నిధుల రాకతో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల బిల్లులను త్వరలోనే వారి వారి ఖాతాల్లో జమ చేసేందుకు హౌసింగ్ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. బేస్మెంట్, స్లాబ్ మరియు ఫినిషింగ్ వంటి వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రతీ సోమవారం గ్రీన్ చానెల్ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు పంపిణీ చేయనుంది. నిధుల లభ్యత పెరగడంతో.. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని కలెక్టర్లు , ప్రాజెక్టు డైరెక్టర్లకు ఆదేశాలు అందాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు.. అంటే మార్చి 31 నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.48 లక్షల ఇళ్ల పనులు కొనసాగుతుండగా.. ఇప్పటికే 60 వేల ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయి. హౌసింగ్ సెక్రటరీ, కార్పొరేషన్ అధికారులు నిత్యం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు.ప్రభుత్వం ఈ పథకానికి బడ్జెట్‌లో రూ. 12 వేల కోట్లు కేటాయించింది. హడ్కో లోన్ , భూముల వేలం ద్వారా వచ్చిన నిధులతో కలిపి ఈ మార్చి లోపు రికార్డు స్థాయిలో ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకునే పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం, పెండింగ్ బిల్లుల విడుదల వార్త ఇప్పుడు లబ్ధిదారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

## నిలకడ వృద్ధిని నమోదు చేస్తున్న దేశ ఆర్థిక వ్యవస్థ

**హైదరాబాద్ డిసెంబర్ 17 ( వెలుతురు)**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 7.2-7.3 శాతం మధ్యన ఉండొచ్చని బ్రిక్వర్క్ రేటింగ్ అంచనా వేస్తోంది. గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశీయ ఆర్థిక వ్యవస్థ నిలకడగా వృద్ధిని నమోదు చేస్తూ వస్తోందని, రానున్న కాలంలో అదే జోరును కనబరిచే వీలుందని బ్రిక్వర్క్ రేటింగ్ సీఈఓ మను సెహగల్, చీఫ్ రేటింగ్ ఆఫీసర్ కేహెచ్ పట్నాయక్ తెలిపారు. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు, వినియోగం పెరగటంతో పాటు ఇటీవలి జీఎస్టీ సంస్కరణలు, వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు వృద్ధికి చోదక శక్తులుగా నిలవనున్నాయని వారు పేర్కొన్నారు. కాగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5-7 శాతం మధ్యన ఉండే అవకాశం ఉందని పట్నాయక్ తెలిపారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రం కూడా వృద్ధి పథంలో పయనిస్తోందని, రానున్న సంవత్సరాల్లో ఏటా 12-13 శాతం వృద్ధితో 2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించే వీలుందన్నారు.

## కరీంనగర్ లో అధికార ఎమ్మెల్యేలకు షాక్

**కరీంనగర్, డిసెంబర్ 17 ( వెలుతురు)**

ఎమ్మెల్యేలు రాజకీయంగా యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ రెండు విడతల్లో జరిగిన ఎన్నికల్లో వాళ్ళ సొంత గ్రామాలలోనే



ఓటమిని చవిచూశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు బలపరిన అభ్యర్థులు.. బీఆర్ఎస్, ఇతర పార్టీల అభ్యర్థుల చేతితో ఓటమి పాలయ్యారు. దీంతో ఎమ్మెల్యేలు స్థానిక అభ్యర్థుల ఎంపికపై సరిగ్గా దృష్టి పెట్టలేదని.. ఇప్పటికైనా వైఫల్యం ఎక్కడ జరిగిందో తెలుసుకొని.. సరిదిద్దుకోవాల్సి అవసరం ఉందనే చర్చ జరుగుతుంది. ఇదే అంశంపై అటు అధిష్టానం కూడా సీరియస్ అయినట్టు తెలుస్తోంది.ఇక సొంత నియోజకవర్గంలోనే అభ్యర్థులను గెలిపించుకోలేకపోయిన వారి జాబితా చూసుకుంటే.. ఉమ్మడి పాలమూరు జిల్లా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి.. తన పక్క ఊరు దన్వాడలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేక పోయింది. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిపై బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక దేవరకద్ర ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ సొంత ఊరు దమత్నాపూర్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. అక్కడ కూడా బిఆర్ఎస్ అభ్యర్థి 120 ఓట్లకు మెజార్టీతో కాంగ్రెస్‌పై గెలిచారు. అటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంత గ్రామం రంగారెడ్డిగూడలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారు.ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం ఇదే రకమైన పరిస్థితి ఉంది. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి షాక్ ఇచ్చారు సొంతూరు ప్రజలు. ఎమ్మెల్యే సొంతూరు పచ్చునూరులో ఒక్క ఓటుతో తేడాతో కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ మద్దతుదారు సర్పంచ్‌గా గెలిచారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ సొంతూరులో తన సోదరుడు ఓడిపోయాడు. అక్కడ బిఆర్ఎస్ మద్దతు పలికిన అభ్యర్థి గెలిచారు. ఇక భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్వగ్రామం దుమ్ముగూడెం మండలం బండిరేవులో సైతం కాంగ్రెస్ ఓడిపోయింది. అక్కడ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలిచారు.ఇలా చాలా ప్రాంతాల్లో తమ సొంత గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పు చూసి ఎమ్మెల్యేలు షాక్ అవుతున్నారు. ఇక మూడవ విడతలో అయినా ఇలాంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యేలకు పీసీసీ ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. మొత్తానికి అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్ స్థానాలు ఓడిపోవడంతో ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారని చర్చ జరుగుతోంది

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని కింద పడేశారు అనేది తప్పుడు ప్రచారం

**హైదరాబాద్ డిసెంబర్ 17 ( వెలుతురు)**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని కింద పడేశారు అనేది తప్పుడు ప్రచారమని రోడ్లు భవనాలు శాఖ వివరణ ఇచ్చింది. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్



వేదికగా అన్ని జిల్లాల కలెక్టరేట్లో ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి గారు వర్చువల్ గా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఆ సందరరేలో 12 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ తరుపున తాత్కాలికంగా ఏర్పాటు చేసింది. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ కోసం వేసిన తాత్కాలిక నిర్మాణాలు తొలగిస్తున్న నేపథ్యంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అక్కడి నుండి తరలించే ప్రక్రియలో భాగంగా విగ్రహానికి ఎలాంటి డ్యామేజ్ జరగకుండా భద్రంగా పక్కకు వాల్చి క్లాత్ ర్యాపింగ్ చేశాం. విగ్రహాన్ని పక్కకు వాల్చిన సందరరేలో ఎవరో దురుద్దేశపూర్వకంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టి దుష్ప్రచారం చేస్తూ యావత్ తెలంగాణ సమాజాన్ని తప్పు దోవ పట్టిస్తు,రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి ఎలాంటి అగౌరవం జరగలేదు. భద్రంగా ర్యాపింగ్ చేసి గుడిమల్కాపూర్ ఇండస్ట్రియల్ వర్క్ షాప్ కు తరలించామని రోడ్లు భవనాలు శాఖ వివరణ ఇచ్చింది.

## ఫిబ్రవరి తర్వాత మూసీ పనులు

**కరీంనగర్, డిసెంబర్ 17 ( వెలుతురు)**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవం తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది ఉగాది నుంచి పనులను స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ ఉన్నట్టు వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలుగు సంవత్సరాది రోజున పనులకు శంకుస్థాపన చేసి, మొదటి దశను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అవసరమైన భూ సేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియలు ఒకేసారి ముందుకు సాగుతున్నాయి.మూసీ పునరుజ్జీవానికి అవసరమైన కీలక నిధుల అంశంలో కూడా స్పష్టత వస్తోంది. ఈ ప్రాజెక్టుకు రుణం అందించేందుకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ఏడీబీ) అంగీకారం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మిగతా ప్రక్రియలు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు అధిరారులు. మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అంతర్జాతీయంగా అమలులో ఉన్న నమూనాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర అధికారులను కొరియా,



జపాన్ వంటి దేశాలకు పంపారు. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మూసీ పునరుజ్జీవాన్ని రాష్ట్ర అభివృద్ధి దృష్టికోణంలో కీలకంగా పరిగణిస్తున్నారు.హెచ్ఎండీఏ పరిధిలో మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీ అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించగా, తొలి దశలో 9 కిలోమీటర్ల పరిధిలో పనులు చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను ఈ నెలాఖరుకల్లా సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డీపీఆర్ పూర్తయ్యాక ఆయా పనులకు అవసరమైన వ్యయ అంచనాలను అధికారులు రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నారు. తొలి దశలో లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ ప్రాంతంలో ప్రత్యేక పనులు చేపట్టనున్నారు. మహాత్మా గాంధీకి సంబంధించిన భారీ విగ్రహం, ఆయన బోధనలను తెలియజేసే మ్యూజియం, వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, మూసీ వెంట రవాణా సౌకర్యాలు కల్పించే రహదారి నిర్మాణం వంటి అంశాలు ఈ దశలో ఉన్నాయి. ఇవన్నీ డీపీఆర్‌లో చేర్చనున్నారుఈ పనుల కోసం రక్షణ శాఖ పరిధిలోని దాదాపు 250 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. అలాగే కొన్ని ప్రైవేటు భవనాలను స్వాధీనం చేసుకుని, ప్రభావితులకు పునరావాసం కల్పించే అంశాలనూ ప్రణాళికలో భాగం చేస్తున్నారు. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత రుణ సేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నారు. తొలి దశ పనులకు సుమారు రూ.4,100 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మొత్తాన్ని రుణంగా అందించేందుకు ఏడీబీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన వెంటనే రుణ మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు.ఫిబ్రవరి చివరి నాటికి రుణ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉండగా, ఆ తర్వాత టెండర్లను పిలిచే యోచనలో ఉన్నారు. అన్ని ప్రక్రియలు అనుకున్నట్లు సాగితే వచ్చే ఉగాది నాటికల్లా మూసీ పునరుజ్జీవం తొలి దశ పనులు ప్రారంభమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పనులను రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## జనం బాటలో కనిపించని జనం

**కరీంనగర్, డిసెంబర్ 17 ( వెలుతురు)**

కల్వకుంట్ల కవిత.. తెలుగు రాష్ట్రాలకు పరిచయం అక్కరలేని పేరు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూతురుగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు తర్వాత దేశమంతటికీ సుపరిచితం అయ్యారు. ఇటీవలే బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురాయ్యరు. పార్టీలో ఉంటూ సొంత పార్టీ నేతలపైనే అవినీతి ఆరోపణలు, విమర్శలు చేయడంతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయారు. ఇప్పుడు తెలంగాణ జాగృతి పేరుతో జనం బాట చేస్తున్నారు. కానీ ఇందులో జనం కనిపించడం లేదు. దీంతో కవిత మరో షర్మిల అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ తరుణంలో కవిత కీలక ప్రకటన చేశారు.బీఆర్ఎస్‌కు వీడ్కోలు చెప్పిన కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 2029 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించి ఊహాగానాలకు బలం చేకూర్చింది. ఎక్స్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ కవిత' సెషన్‌లో పార్టీ పేరు, లక్ష్యాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ ఉద్యమాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. 'పార్టీ పేరు ప్రజలు సూచించినట్టుగానే పెడతాం' అని కవిత స్పష్టం చేసింది. మహిళలు, యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడం



ప్రధాన లక్ష్యం. స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ రక్షణలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని హామీ.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కవిత తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో వైఫల్యంతో లక్షల మంది విద్యార్థులు చదవుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలు, ఫార్మాసిటీ భూముల్లో 'ఫ్యూచర్ సిటీ' డ్రామా, సింగరేణి నిర్లక్ష్యం, ఈస్ట్ జోన్ మౌలిక సదుపాయాల లోపాలను ప్రస్తావించారు. జాగృతి సభ్యత్వ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించింది.ఫార్మాసిటీ రైతులకు మద్దతుగా త్వరలోనే పోరాటం చేస్తానని హెచ్చరించింది. సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాడతామని స్పష్టం చేశారు. హైదరాబాద్ వెస్ట్‌కు ప్రాధాన్యత ఇచ్చి ఈస్ట్‌ను విస్మరించారని ఆరోపణ. ఈ విమర్శలు కాంగ్రెస్‌లో కొంపవైన ఆందోళన కలిగించాయి.నెటిజన్ల ప్రశ్నలకు సరదాగా అభిమాన హీరో ఎవరు అని అడిగారు. స్పందించిన కవిత మెగాస్టార్ చిరంజీవి అభిమాని అయినప్పటికీ, రామ్ చరణ్ వినయవంతుడు, సూపర్ డాన్సర్ అని ప్రశంసించింది. చిన్నతనంలో ఎర్రమంజిల్‌లో గడిపిన క్షణాలు అత్యంత ఆనందకరమైనవని గుర్తుచేసింది.కవిత ప్రకటన బీఆర్ఎస్‌లో కలవరం రేపింది. 2029 వరకు తెలంగాణ జాగృతి బలపడితే కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనుంది. మహిళా - యువత ఫోకస్‌తో కొత్త ఓటు బ్యాంక్ ఏర్పాటవుతుందని విశ్లేషకులు అంచనా.

## ఆగని పైరసీ...

**హైదరాబాద్, డిసెంబర్ 17 ( వెలుతురు)**




ఐబొమ్మ రవిపై పోలీసులు 4 రకాల కేసులు నమోదు చేశారు. ఇప్పటికే అతన్ని రెండుసార్లు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించారు. అది ఏమాత్రం చాలలేదని చెబుతూ.. మళ్లీ కస్టడీ కోరారు. దాంతో కోర్టు.. 4 కేసుల్లోనూ కస్టడీకి అనుమతించింది. ఒక్కో కేసుకూ 3 రోజుల చొప్పున.. 12 రోజులు కస్టడీకి అనుమతించింది. అందువల్ల పోలీసులు గురువారం నుంచి మళ్లీ రవిని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించడం మొదలుపెడతారు. ఇదంతా ఓకే.. కానీ అసలు సమస్య సాల్వ్ అవ్వలేదు.రవి అరెస్టు తర్వాత పైరసీ ఎక్కడా ఆగలేదు. కొత్తగా రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలూ ఎప్పట్లాగే పైరసీ అవుతున్నాయి. ఒక్క సినిమా కూడా పైరసీ అవ్వకుండా ఆగింది లేదు. మరి రవిని అరెస్టు చేసి పోలీసులు సాధించింది ఏంటి? అనే ప్రశ్న వస్తోంది. అసలు పైరసీ ఎందుకు ఆగట్లేదు అనేది మనం లోతుగా ఆలోచించాల్సిన విషయం. ఎందుకు అంటే.. రవి.. ఏ కొత్త సినిమానూ డైరెక్టుగా పైరసీ చెయ్యలేదు. అంటే.. థియేటర్‌కి వెళ్లి.. రహస్యంగా వీడియో రికార్డులు చెయ్యడం వంటివి రవి చెయ్యలేదు. అతను ఇతర పైరసీ సైట్ల నుంచి పైరసీ సినిమాల్ని తీసుకొని.. ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. అందువల్ల అసలు పైరసీ సైట్లు అలాగే ఉన్నాయి. వాటిని పోలీసులు బ్రేక్ చెయ్యలేకపోతున్నారు. రవి దొరకగానే.. అతనే పైరసీ కింగ్ అని చెప్పారు. కానీ.. అతను పైరసీ మాఫియాలో చిన్న పార్ట్ మాత్రమే.మనకు ఇంకో డౌట్ రావచ్చు. ఓటీటీలో సినిమాల్ని అతను పైరసీ చేసేవాడు కదా. ఇక ఇప్పుడు ఆ పైరసీ ఆగిపోయినట్లే కదా అని. అంత లేదు. ఆ పైరసీ కూడా ఆగలేదు. రవి ఏం చేసేవాడంటే.. DRM టెక్నాలజీని వాడేవాడు. దీని ద్వారా ఓటీటీ సినిమాలను ప్లే చేస్తూ.. స్క్రీన్ రికార్డ్ చేసేవాడు. అదే సమయంలో.. ఆడియో కూడా రికార్డ్ అయ్యేది. అలా రికార్డ్ అయిన సినిమాల్ని ఐబొమ్మ, బొప్పం వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేశాడు. రవి అరెస్టు అయిన తర్వాత కూడా ఓటీటీ సినిమాలు పైరసీ అవుతూనే ఉన్నాయి. చాలా మంది DRMని వాడి.. పైరసీ చేస్తున్నారు. అంటే.. రవి అనే వ్యక్తి.. ఈ పైరసీ మాఫియాలో కింగ్ కాదు. అతని అరెస్టుతో పోలీసులు సాధించేది ఏమీ లేదని తేలిపోతోంది.

## టోఫెల్ ఐబీటీ లో సంస్కరణలు

**హైదరాబాద్ డిసెంబర్ 17 ( వెలుతురు)**

ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్ భాషా నైపుణ్యాన్ని న్యాయపరంగా, సులభంగా, తగిన ప్రమాణాలతో పెంపొందించే క్రమంలో టోఫెల్ ఐబీటీ పరీక్షలో దశలవారీగా సంస్కరణలు ప్రవేశపెట్టనున్నట్లు అంతర్జాతీయ ఈటీఎస్ (ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్) సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిద్ని రోడ్రిగస్ డిసౌజ వెల్లడించారు. హైదరాబాద్ బేగంపేటలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ... 'తాజాగా టోఫెల్ ఐబీటీ పరీక్ష విధానంలో మార్పులు చేశా రు. ఇకపై పరీక్ష ఫలితాలు 72 గంటల్లోనే అందుబాటు లోకి రానున్నాయి. ఇంటి నుంచే పరీక్ష రాసే అభ్యర్థులకు మరింత భద్రత, సహకార వాతావరణం కల్పించేలా ఈటీఎస్ ద్వారా శిక్షణ పొందిన ఇన్విస్ ప్రొక్టర్లు, ఏఐ ఆధారిత గుర్తింపు నిర్ధారణ విధానాన్ని అమలు చేయనున్నా రు. వచ్చే ఏడాది జనవరి నుంచి చదవడం, వినడం వంటి విభాగాల్లో మల్టీస్టేజ్ ఎడాప్టివ్ టెస్టింగ్ విధానాన్ని ప్రవేశపె ట్టనున్నారు. అభ్యర్థి ప్రతిభ ఆధారంగా ప్రశ్నల కఠినత మారే విధానం, వాస్తవ అకడమిక్ ఇంగ్లిష్ వినియోగాన్ని తప్పనిసరి చేయనున్నారు. పరీక్ష స్కోర్, రిపోర్టింగ్‌లోనూ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ప్రసుత్తం ఉన్న 0-120 స్కేల్తోపాటు సీఈఎస్ఆర్ ప్రమాణాలకు అనుగుణం గా 1-6 బ్యాండ్ స్కేల్నుకూడా ప్రవేశపెట్టనున్నారు. తద్వా రా ప్రపంచవ్యాప్తంగా విద్యాసంస్థలు, విద్యార్థులు, టోఫెల్ స్కోర్లను సులభంగా అర్థం చేసుకోవచ్చు' అని ఆయన తెలిపారు.

# అమరావతిలోనే గణతంత్ర వేడుకలు



**అమరావతి, డిసెంబర్17( వెలుతురు):**
గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలను రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రతి ఏటా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి మాత్రం రాజధాని అమరావతిలోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు రాయపూడి సీఆర్డీఏ ఆఫీసు సమీపంలో 20 ఎకరాల్లో రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సీఆర్డీఏకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

# గ్రామస్థాయి సామర్థ్యాల పెంపునకు కృషి

## - పవన్ సూచన



**అమరావతి, డిసెంబర్17(వెలుతురు):**
రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని.. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారు.గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ వర్గాల ఘర్షణ

## - ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు

**ఖమ్మం,డిసెంబర్17( వెలుతురు):**
ఖమ్మం జిల్లా టేకులపల్లి మండలం బద్దుతండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఓ వ్యక్తి తొలుత గుర్తింపు కార్డు లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. ఓటేసేందుకు అధికారులు నిరాకరించడంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత గుర్తింపు కార్డుతో మరోసారి అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో గమనించిన కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా గంగారావు.. సదరు వ్యక్తి దొంగ ఓటు వేస్తున్నాడని ఆరోపిస్తూ ఆగ్రహానికి గురై అతడిపై చేయిచేసుకున్నాడు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. నల్గొండ జిల్లా డిండి మండలం శాంతిగూడెంలోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరికి గాయమైంది. అతడిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్‌లో సర్పంచ్ అభ్యర్థి వద్ద పోలీసులు నగదు స్వాధీనం చేసుకన్నారు. స్థానిక పోలింగ్ కేంద్రం సమీపంలో జనం గుమిగూడి ఉండటంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. సర్పంచ్ అభ్యర్థి వద్ద రూ.28,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.

# ఏపీ సమస్యలపై తెలంగాణలో ఆందోళన...



**హైదరాబాద్, డిసెంబర్17( వెలుతురు):**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొందరు చేస్తున్న పనులు పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నాయి. చాలామంది నేతలు ఏపీలో రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ మాత్రం పక్క రాష్ట్రాల్లో చేస్తున్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి వారంలో మూడు రోజులు పాటు తాడేపల్లి కి వచ్చి పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. మిగతా నాలుగు రోజులు బెంగళూరుకు పరిమితం అవుతున్నారు. అయితే ఆయనను చూసి ఇప్పుడు కొత్తగా యాంకర్ శ్యామల లాంటి వారు సైతం ఏపీని తొంగి చూడడం లేదు. హైదరాబాదులో ఉంటూ ప్రత్యేక వీడియోలు విడుదల చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై అధికార ప్రతినిధి హోదాలో ఇలా వీడియోలు తీసి మీడియాకు అందిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అంతవరకు ఓకే కానీ.. ఏకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సైతం హైదరాబాదులోనే.. అది కూడా తాను నివాసం ఉంటున్న కూకట్పల్లి ప్రాంతంలోనే నిర్వహిస్తుండడం మాత్రం కాస్త అతిగా మారుతుంది.సోషల్ మీడియావచ్చాక రాజకీయ పార్టీల తీరు మారింది. ఆ పార్టీ కార్యక్రమాల తీరు కూడా మార్చేశారు. ఎక్కడో విదేశాల్లో ఉంటే సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాకు జత చేస్తున్నారు. మెయిన్ మీడియా కూడా అదే వీడియోను ప్రసారం చేసి వారికి ఎనలేని ప్రచారం కల్పిస్తోంది. అయితే పెద్ద నేతలు వరకు ఓకే కానీ అధికార ప్రతినిధి హోదాలో.. పనిచేస్తున్న యాంకర్ శ్యామల లాంటి వారు కూడా ఇలా చేయడం ఏంటి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక ప్రశ్న వినిపిస్తోంది. పైగా ఆమెకు ఆర్థిక ప్రయోజనం ఉందన్న టాక్ ఉంది. జీతాల రూపంలో సేవలు అందిస్తున్నారు అన్న మాట వినిపిస్తోంది.ఇటీవల పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టయ్యారు. అయితే ఆమెకు ఆ విషయం తెలియదు అన్నట్టు ఉంది. వారు రెండు రోజుల క్రితం అరెస్టు అయితే.. ఆమె నిన్ననే కారుమూరి వెంకటరెడ్డి అనే నేత కలిసి కూకట్పల్లిలో ఆందోళన చేశారు. అంతకు ముందు కూడా ఆమె ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఒక ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు హైదరాబాదులో. అక్కడే సంతకాల సేకరణ చేపట్టారు. అయితే ఆమె ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ హైదరాబాదులో ఉంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తన బుల్లితెర కెరీర్ ను వదులుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి కొంత మొత్తం జీతం అందుకుంటున్నారన్న టాక్ ఉంది. అందుకే కాబోలు హైదరాబాదు నుంచి తన రాజకీయాలను సాగిస్తున్నారు. అయితే తమకు అలాంటి అవకాశం కల్పించాలని ఇప్పుడు వైసీపీ నేతలు పార్టీ హై కమాండ్ ను కోరుతున్నారు. ఎక్కడో వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయం చేస్తాము అంటూ సెటైర్లు వేస్తున్న వారు ఉన్నారు.

# అమరావతి వర్సెస్ ఫ్యూచర్ సిటీ

**హైదరాబాద్, విజయవాడ, డిసెంబర్17( వెలుతురు):**
ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలు చెరో క్రొత్త నగరాన్ని నిర్మించే పనిలో ఉన్నాయి. ఏపీ ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్మించే ప్రయత్నం గత ఆరేళ్ల గా చేస్తూనే ఉన్నారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాదును అనుకునే మరో నగరాన్ని సృష్టించడం కోసం చాలా కష్టపడుతున్నారు. ఒకప్పుడు ఒకే పార్టీలో ఉన్న ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తమ డ్రీం ప్రాజెక్టులను సాకరం చేసే పనిలో పడ్డారు. రాజకీయంగా తెలంగాణ సీయం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యర్థులు పదేపదే తెలంగాణ మూవ్ మెంట్ సమయంలో ఆయన పాత్ర పై ప్రశ్నలు సంధిస్తూ ఉంటారు. వాటికి చెక్ పెట్టేందుకు తనదైన బ్రాండ్ ను ప్రమోట్ చేసేందుకు ఫ్యూచర్ సిటీ పేరుతో మరో కొత్త నగరాన్ని సృష్టించే పనిలో రేవంత్ పడ్డారు. హైదరాబాదును ఆదుకుహైదరాబాదును అనుకుని నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రమోషన్స్ కోసం ఇటీవల ఆయన ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ సమిట్ టాక్ అఫ్ ది స్టేట్ అయింది. ముందుగా ఫ్యూచర్ సిటీ కోసం 30 వేల ఎకరాల్లో దీన్ని నిర్మిస్తుండగా భవిష్యత్ లో దాదాపు లక్షా ఎనభై వేలకు పైగా ఎకరాల్లో విస్తరించే ఆలోచనలో ఉన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో నిర్మిస్తున్న ఈ నగరం ఔటర్ రింగ్ రోడ్, శ్రీశైలం రోడ్డు, నాగర్జున సాగర్ రోడ్ ల మధ్య శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు ఒక 30 కిమీ దూరం లో రానుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు కు సైబర్ సిటీ, వైఎస్ ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ నిర్మాతలుగా పేరు ఉంది. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ నిర్మాత గా గా తన పేరు ఉండాలని తెలంగాణ ప్రస్తుత సీయం రేవంత్ రెడ్డి ట్రై చేస్తున్నారు. ఈ సిటీ లో ఫార్మా, AI, ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలను ప్రోత్సహించేలా 6 థీమ్ సిటీలను నిర్మించే ప్లాన్ చేశారు రేవంత్. ఇప్పటికే ఆ దిశగా పెట్టుబడులను ఆకర్షించే పనిలో పడింది తెలంగాణ ప్రభుత్వం.కనీసం 10 లక్షల




మంది నివసించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వానికి పెట్టుబడుల ఆకర్షణ పెద్ద కష్టం కాదు. హైదరాబాద్ పేరుతో ఆల్రెడీ ఎస్టాబ్లిష్ అయిన ప్రపంచ స్థాయి సిటీ వారికీ అండగా ఉంది. కేంద్రంపై మరీ ఎక్కువ గా ఆధార పడాల్సిన అవసరం రేవంత్ కు లేదు. ఈ క్రొత్త సిటీ నిర్మాణ పర్యవేక్షణ కు ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ ఆథారిటీ ని కూడా ఏర్పాటు చేశారు. ఈ ఫ్యూచర్ సిటీ ని తెలంగాణ లోని అన్ని ప్రాంతాలతో డైరెక్ట్ గా కనెక్ట్ చేసే రోడ్లు రెడీ చేస్తున్నారు. అలాగే ఫ్యూచర్ సిటీ ని అమరావతి మీదుగా మచిలీపట్నం పోర్ట్ తో లింక్ చేసే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కు కూడా ప్రయత్నాలు కొలిక్కి వస్తున్నాయి. 2028 ఎన్నికల టార్గెట్ గా ఫ్యూచర్ సిటీ తొలి దశ పూర్తి చేసే పనుల్లో సీయం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారు.ఏపీ రాజధాని నిర్మాత గా తనపేరు నిలబడి పోవాలని సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నం అమరావతి. మధ్యలో జగన్ ప్రభుత్వం ఉన్న 5ఏళ్ళు తీసేస్తే ఇప్పటికి అమరావతి పనులు మొదలై 6ఏళ్ళు అయింది. ప్రజల నుండి సేకరించిన 33వేల ఎకరాలకు తోడు మరో 23 వేల ఎకరాల వరకూ (ప్రస్తుతానికి) భూమి ల్యాండ్ పూలింగ్ లో తీసుకుని అక్కడ ప్రపంచ స్థాయి రాజధాని ని 9విభాగాలుగా (నవ నగరాలు ) కట్టాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతానికి %జ=ణూ% బిల్డింగ్, అసెంబ్లీ, హై కోర్ట్, సచివాలయం (తాత్కాలికం ) మినహామిగిలిన బిల్డింగ్స్ ఏపీ రెడీ కాలేదు. క్వాంటం వ్యాలీ వస్తుంది అని చెబుతున్నా దాని స్వరూపం పై స్పష్టత రావాల్సి ఉంది. సమస్య ఏమిటంటే ప్రవేట్ పెట్టుబడులు అమరావతిలో ఇంకా పూర్తిగా కార్యరూరం దాల్చలేదు.కేంద్రం నుండి కూడా పూర్తి స్థాయిలో అమరావతి కి సాయం అందుతుందా అంటే లేదనే చెప్పాలి. ఇచ్చేదంతా అప్పుగానే ఇస్తున్నారు. పైగా ఏపీ కి రెవెన్యూ పరం గా అండగా నిలబడే హైదరాబాద్ లాంటి నగరం లేదు. అయినప్పటికీ చంద్రబాబు మొండిగా అమరావతి కోసం పోరాడుతున్నారు. ఏదేమైనా 2029 ఎన్నికలకు ముందుగానే అమరావతి కి ఒక రూపం తేవాల్సిన అవసరం పొలిటికల్ గా చంద్రబాబు పై ఉంది. ప్రస్తుతానికి అయితే ఒక మేర రేవంత్ ఫ్యూచర్ సిటీ పనులు కాస్త స్పీడ్ గా జరుగుతున్నట్టు కనిపిస్తున్నా చంద్రబాబు కూడా ప్రతికూల పరిస్థితుల్లోనూ తాను అనుకున్నది సాధించి తీరతారని ఆయన అభిమానులు కూటమి నేతలు అంటున్నారు.

# పంచాయతీ ఎన్నికలతో గులాబీ జోష్


**హైదరాబాద్, డిసెంబర్17( వెలుతురు):**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ముగింపు దశకు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది. బీఆర్ఎస్ పార్టీ కూడా మంచి పోటీ ఇచ్చింది. గ్రామాల్లో పట్టు కోల్పోలేదని రుజువైంది. బీజేపీ ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేసింది. ఇప్పుడు ఇదే జోష్‌ను జెడ్పీటీసీ ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు తీసుకెళ్లేందుకు వ్యూహాలు రచించే పనిలో ఉన్నారు గులాబీ అధినేత. అందుకే పార్టీ ఎల్పీతోపాటు పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 21న తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం భేటీ జరగనుంది. ఇందులో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.2023 ఎన్నికల్లో పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని గులాబీ దళం చాలా గట్టిగా ఆశలు పెట్టుకుంది. కానీ ప్రజలకు మాత్రం కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు ఒక్కసారిగా ఢీలాపడిపోయాయి. దీనికి తోడు అప్పటి నుంచి కేసీఆర్ ఒకట్రెండు పార్టీ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క భారీ రాజకీయ నిర్ణయాలు తీసుకోలేదు. అప్పుడప్పుడు నిరసనలకు పిలుపునిచ్చినా అవి అంతగా ప్రభావం చూపలేదు. కవిత తిరుగుబాటుతో పార్టీ మరింత పలుచనైంది. కేటీఆర్, హరీష్ ఇద్దరే పార్టీ కొందరు సీనియర్స్‌తో కలిసి వచ్చిన ఎన్నికలను ఎదుర్కొంటున్నారు. పంచాయితీ ఎన్నికలు మినహా ఏ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ తమ స్థాయిలో రాణించలేకపోయింది. బీఆర్ఎస్ పరిస్థితి




చూసిన వారంతా బీజేపీ ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని చూశారు. కానీ ఆ పార్టీ కూడా అంతర్గత కుమ్ములాటలతో రెండు అడుగులు ముందుగు ఆరు అడుగులు వెనక్కి వెళ్తోంది. దీంతో ప్రజల మనసు మారినట్టు కనిపిస్తోంది. అందుకే పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ తర్వాత స్థానం బీఆర్ఎస్‌కు కట్టబెట్టారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వరుస దెబ్బలతో చతికిలబడిన పార్టీకి ఈ ఫలితాలు కాస్త ఊరట ఇచ్చాయి. దీన్ని మరింత దూకుడుగా తీసుకెళ్లాలని పార్టీ అధినాయకత్వం వ్యూహాలు రచిస్తోంది.బీఆర్ఎస్ అంటే దూకుడు, పోరాట స్వభావం ఉన్న పార్టీ. అలాంటి పార్టీ ఇప్పుడు ఉన్న స్థితిని ఆ పార్టీ నాయకులు ఎవరూ జీర్ణించులేకపోతున్నారు. అందుకే దీన్ని మార్చాలని కేసీఆర్ యోచిస్తున్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 19 కీలక సమావేశం పెడుతున్నారు. ఇందులో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నమ్మకం ఉంచి గెలిపించారని దాన్ని ముందుకు కొనసాగించాలని సూచించనున్నారు. తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం జరగనుంది. ఇందులో భవిష్యత్‌లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలతోపాటు పోరాటాలపై కూడా ఫోకస్ చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించనున్నారు. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం చేసేలా పొరుగు రాష్ట్రాలు నీటిని తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే అంశంపై పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతోంది. నీటి విషయంలో జరుగుతున్న అన్యాయం సహా కాంగ్రెస్ హామీలు ఇచ్చి ఎగ్గొట్టిన వాటిపై ఎక్కువ దృష్టి పెట్టనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని ఆ ఎన్నికలకు కూడా సిద్ధపడాలని దిశానిర్దేశం చేయనున్నారు. గులాబీ నేతలకు దిశానిర్దేశం చేయడమే కాకుండా తాను కూడా కొన్ని పోరాటాల్లో పాల్గొంటానని నేతలకు కేసీఆర్ చెప్పనున్నారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ ప్రభుత్వానికి టైం ఇచ్చామని ఇప్పుడు తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన టైం వచ్చిందని అందుకే తానే క్షేత్రస్థాయిలోకి దిగబోతున్నట్టు కేసీఆర్ చెప్పనున్నారని తెలుస్తోంది

# గీతంపై సర్కారు కోర్టు తలంటు...

**హైదరాబాద్, డిసెంబర్17( వెలుతురు):**
హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీ 2008 నుండి అంటే గత 17 ఏళ్లుగా సుమారు రూ. 118 కోట్ల కరెంట్ బిల్లు బకాయి పడటంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యుత్ శాఖ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ వర్సిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక, అధికారుల తీరును తప్పుపట్టారు. సామాన్యులు వెయ్యి రూపాయలు కట్టకపోతే కనెక్షన్ కట్ చేసే అధికారులు, వర్సిటీకి ఇన్ని ఏళ్లుగా ఎందుకు వెసులుబాటు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ భారీ బకాయిలపై పూర్తి వివరాలతో సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యాసంస్థ గీతం డీమ్డ్ యూనివర్సిటీ విద్యుత్ బిల్లుల చెల్లింపు విషయంలో తీవ్ర వివాదంలో చిక్కుకుంది. గత 17 ఏళ్లుగా అంటే 2008 నుండి ఈ విద్యాసంస్థ ఒక్క రూపాయి కూడా విద్యుత్ బిల్లు చెల్లించలేదని వెల్లడి కావడంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. సుమారు రూ. 118 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోవడమే కాకుండా.. అధికారులు దీనిపై మెతక వైఖరి ప్రదర్శించడంపై హైకోర్టు తీవ్రంగా మండిపడింది.ఈ కేసును విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సామాన్య పౌరులు కేవలం వెయ్యి రూపాయల బిల్లు చెల్లించకపోయినా.. కనికరం లేకుండా విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తున్న అధికారులు.. ఇన్ని కోట్లు బకాయి ఉన్న వర్సిటీపై ఎందుకు చర్యలు




తీసుకోలేదని ప్రశ్నించారు. గీతం యూనివర్సిటీకి అదనంగా ఏమైనా ప్రత్యేక వెసులుబాటు ఉందా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు మిన్నకుండిపోయారా? అని నిలదీశారు. 2008 నుండి అంటే దాదాపు మూడు వేర్వేరు ప్రభుత్వాలు మారినా, ఈ బకాయిల వసూలు ప్రక్రియ జరగకపోవడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది.నోటీసులను సవాల్ చేసిన గీతం వర్సిటీ.ఇటీవల టీజీఎస్పీడీసీఎల్ అధికారులు వర్సిటీకి రూ. 118 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీ చేయడంతో.. ఆ నోటీసులను సవాల్ చేస్తూ గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. అయితే, సుదీర్ఘకాలంగా బిల్లులు చెల్లించకపోవడాన్ని సమర్థించుకోవడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఉదంతంపై పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేయాలని, సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని జస్టిస్ ఆదేశించారు.ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా ఆడిటింగ్ జరిగే క్రమంలో ఇన్ని కోట్ల బకాయిలు అధికారుల కంటపడకపోవడం వెనుక లోతైన లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయని ఛార్జీలు పెంచుతున్న తరుణంలో.. ఇలాంటి భారీ సంస్థల నుండి బకాయిలు వసూలు చేయడంలో వైఫల్యం చెందడంపై ప్రజల నుండి కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హైకోర్టు జోక్యంతోనైనా ఈ భారీ బకాయిలు ప్రభుత్వ ఖజానాకు చేరుతాయో లేదో వేచి చూడాలి.



వెలుతురు



# నాకు జీవితమే ఇచ్చారు.. పవన్‌పై బండ్లన్న ఎమోషనల్ పోస్ట్



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 17 :** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' బ్లాక్‌బస్టర్ విజయం సాధించడంతో, దర్శకుడు సుజీత్ కు ఆయన లగ్జరీ కారును గిఫ్ట్ ఇచ్చిన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ సుజీత్ భావోద్వేగంగా స్పందించారు. ఈ ట్వీట్‌కు




స్పందిస్తూ నిర్మాత బండ్ల గణేష్ చేసిన రీట్వీట్ మరింత చర్చకు దారి తీసింది. "కంగ్రాట్యులేషన్స్.. మీకు వారు కారు ఇచ్చారు.. నాకు జీవితమే ఇచ్చారు" అంటూ బండ్ల గణేష్ చేసిన కామెంట్ అందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. పవన్ కళ్యాణ్‌తో తనకున్న అనుబంధాన్ని మరోసారి గుర్తు చేస్తూ బండ్ల గణేష్ చేసిన ఈ ట్వీట్ నెటిజన్ల హృదయాలను తాకింది. చాలా మంది అభిమానులు ఈ ట్వీట్‌కు పాజిటివ్‌గా స్పందిస్తూ, "ఇదే నిజమైన కృతజ్ఞత", "అభిమానాన్ని డబ్బుతో కొలవలేం" అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# రొమ్ము క్యాన్సర్ మహిళలకు ఆపేరేషన్లు


## సోనూసూద్ మరో బృహత్తర కార్యక్రమం

ఇప్పటికే ఎంతోమందికి సాయం చేసి సోనూసూద్ రియల్ లైఫ్ హీరో అనిపించుకున్నారు. ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. తాజాగా మరోసారి ఆయన తన మంచి మనసును చాటుకున్నారు. తన ఫౌండేషన్ ద్వారా దేశంలో ఉన్న 500 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ చికిత్స చేయించినట్లు వెల్లడించారు. దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంపై మరింత దృష్టిసారించినట్లు తెలిపారు. మొత్తం 500కి పైగా శస్త్రచికిత్సలు జరిగాయి. 500 మంది మహిళలను మేం కాపాడగలిగాం. వారంతా కొత్త జీవితాన్ని పొందారు. వారి కుటుంబాల్లో ఆనందం నింపినందుకు నేనెంతో సంతోషంగా ఉన్నాను. సమష్టి కృషి ద్వారా మాత్రమే ఇలాంటి గొప్ప పనులు జరుగుతాయని సోనూసూద్ తెలిపారు. వైద్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో తానెప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు. సినిమాల్లో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి సాయం చేస్తున్నారు.



# మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.



# వారణాసి సెట్స్‌కు వస్తా రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్




'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం.

మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షాట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.

# యువదర్శకుడు కెకె కన్నుమూత

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున



హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీక్రి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. నాగార్జున లాంటి పెద్ద హీరో తనకు అవకాశం ఇవ్వడం వల్లే తాను దర్శకుడిగా ఎదగగలిగానని కిరణ్ కుమార్ ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండేవారు. ఇండస్ట్రీలో ఆయనను అందరూ 'కేకే' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. కాగా.. కిరణ్ కుమార్ మృతి పట్ల టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, దర్శకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడైన దర్శకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

# ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.




# బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

## హైకోర్టును ఆశ్రయించిన నటి శిల్పాశెట్టి

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు. తాము దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, దేశ న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని' శిల్పా శెట్టి పేర్కొన్నారు. బిజినెస్‌మెన్ రంజిత్ బింద్రా స్థాపించిన 'బాస్టియన్ హాస్పిటాలిటీ'లో 2019లో పెట్టుబడి పెట్టిన శిల్పా శెట్టికి ఇందులో 50 శాతం భాగస్వామ్యం ఉంది. బెంగళూరులో అత్యంత ఖరీదైన పబ్‌లలో ఒకటిగా పేరొందిన బాస్టియన్, ఇప్పుడు వరుస వివాదాలతో వార్తల్లో నిలిచింది.



# కాంగ్రెస్‌కు అనుకూలంగా పోలీసులు తీరు

**- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత**

**- కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన మాజీమంత్రి**



**మెదక్,డిసెంబర్17( వెలుతురు):**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తూ బీఆర్ఎస్ మద్దతుదారుల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం స్థానిక ఎన్నికల సందర్భంగా స్వగ్రామమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయకపోగా.. గ్రామాల్లో ఓటర్లను మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధమైన చర్యగా ఆమె విమర్శించారు. పోలీసులు గత రెండు మూడు రోజులుగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త ఇంట్లోకి చొరబడి కొట్టడం అమానుషమని అన్నారు.అలాగే కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో బీఆర్ఎస్ మాజీ జడ్పిటిసి ఇంట్లో లిక్కర్ అమ్ముతున్నారంటూ హడావుడి చేయడం రాజకీయ కక్షతో చేసిన చర్యగా ఆరోపించారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిన్న రాత్రి పోలీసుల పహారాలోనే డబ్బులు తీసుకువచ్చి లైట్లు ఆపేసి కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంపిణీ చేశారని ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలకు పోలీసులు మౌనసాక్షిగా ఉండటం ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు.ఈ ఘటనలపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి రో÷–లడెక్కి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి, కుంట లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# రాజధాని కాలుష్యంపై ఆందోళన

**- 50శాతం వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం**



**న్యూఢిల్లీ,డిసెంబర్17( వెలుతురు):**

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది. ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (ఖజఅఅ)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ముథోల్‌లో భారీగా ఓటర్ల తరలిరాక

**- సమయం ముగిసినా క్యూలో ఓటర్లు**



**నిర్మల్,డిసెంబర్17( వెలుతురు):**

పంచాయతీ ఎన్నికల్లో స్థానిక ప్రజలు ఓటేసేందుకు భారీగా తరలి వచ్చారు. దీంతో గ్రామాల్లో పోలింగ్ 85శాతం వరకు చేరుకుంది. నిర్మల్ జిల్లా ముథోల్ పోలింగ్ కేంద్రంలో ఓటర్లు క్యూలైన్‌లో బారులు తీరి కనిపించారు. పోలింగ్ సమయం ముగిసినా క్యూలో ఉండడంతో వారికి ఓటేసేందుకు అధికారులు అనుమతించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు సిబ్బంది టోకెన్లు అందజేశారు. దాదాపు 10 వేలకు పైగా ఓటర్లు కలిగిన ఈ పంచాయతీలో సర్పంచ్ పదవి కోసం 10 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. భారీ సంఖ్యలో ఉన్న ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. మొత్తం 16 వార్డులకు గాను ఒక్క వార్డు ఏకగ్రీవమైంది. మిగిలిన 15 వార్డులకు సరిపడేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయలేదు. మరోవైపు ఈ 15 వార్డుల్లో 50 మంది అభ్యర్థుల వరకు పోటీలో ఉన్నారు. దీంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లంతా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఓటు వేసే వారందరికీ ప్రవేశం, నిష్క్రమణ ఒకే మార్గం కావడంతో రద్దీ పెరిగింది.

# జర్మనీలో రాహుల్ పర్యటన

**- మ్యూనిచ్‌లో బిండబ్ల్యూ ప్లాంట్ సందర్శప**

**- తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన**

**బెర్లిన,డిసెంబర్17( వెలుతురు):**

జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు.÷ాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది.



బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపివేసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

## మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం

**- ఒకరు మృతి..తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలు**

**హైదరాబాద్,డిసెంబర్17( వెలుతురు):**

నగరంలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం సృష్టించింది. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఒకరు మరణించగా, తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు.బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వేదంగా దూసుకొచ్చిన ఇన్నోవా కారు అదుపుతప్పి దుర్గానగర్ వద్ద ఓ షెడ్డులోకి దూసుకెళ్లిది. దీంతో అందులో నిద్రిస్తున్న వారిపైనుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో దీపక్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. అతని తండ్రి ప్రభుమహారాజ్ (60), సత్తునాథ్ (27) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఉస్మానియా దవాఖానకు తరలించారు.



బాధితులు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. శంషాబాద్ నుంచి సంతోశ్‌నగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కాగా, ప్రమాదానికి కారణమైన కారులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వెల్లడించారు.

# ఊరిమీద మమకారంతో ఉద్యోగానికి రాజీనామా

**- ఉప సర్పంచ్‌గా గెలిచిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి**

**సంగారెడ్డి,డిసెంబర్17( వెలుతురు):**

ఊరికి సేవ చేయాలన్న సంకల్పంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉప సర్పంచ్‌గా గెలుపొందాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసిన ఓ వ్యక్తి ఉప సర్పంచ్ పదవిని దక్కించుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేసేవాడు. అతడి తల్లిదండ్రులు 18 ఏళ్లపాటు గ్రామంలో పదవుల్లో ఉన్నారు. వారి బాటలోనే సేవ చేయాలని ప్రవీణ్ నిర్ణయించుకున్నాడు. ఉద్యోగాన్ని వదిలి గ్రామానికి వచ్చాడు. ఇటీవల జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేయాలని భావించాడు. అయితే రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో తన అనుచరుడిని సర్పంచ్‌గా గెలిపించుకున్నాడు. ప్రవీణ్ వార్డు మెంబర్‌గా విజయం సాధించి ఉపసర్పంచ్ పదవిని దక్కించుకున్నాడు. సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు తాను కోరుకున్నట్లే రావడంతో మరింత సంతోషంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. తామిద్దరం కలసి గ్రామాభివృద్ధికి పాటుపడతామని అన్నారు.

# రెండేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

**- ఓటేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

**మహబూబ్‌నగర్,డిసెంబర్17( వెలుతురు):**

అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన బీఆర్ఎస్ అభ్యర్థులు తెగించి కోట్లాడుతున్నారని, మూడో విడతలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. రెండేళ్లుగా ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేల సొంత గ్రామంలో కాంగ్రెస్ ఓటమి పాలవుతుండడంతో కాంగ్రెస్ సర్పంచును గెలిపిస్తేనే నిధులు మంజూరు చేస్తామని అనేక చోట్ల ఎమ్మెల్యేలు ఓటమితో ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.ఎమ్మెల్యే నియోజకవర్గంలో అందరికీ ప్రజా ప్రతినిధిగా ఉంటారని, అభివృద్ధి, సంక్షేమంలో ప్రజలను సమానంగా చూడాలన్నారు. సీఎం జిల్లా నుంచి ఉన్నప్పటికీ ఆశించినంత అభివృద్ధి జరగడం లేదని ఆరోపించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని వెల్లడించారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com